
ఈనాడు
అమరావతి
గుంటూరు

దుర్గతి నాశిని.. సద్గతి దాయుని



దుర్గమ్మ రూపంలో....

నేడు మహిషాసుర మర్దినిదేవిగా దర్శనం...

ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలలో ఎనిమిదో రోజు శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దినిదేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



అమ్మ కరుణ కోరుతూ కుంకుమ పూజ



భక్తులకు నక్షత్ర హారతి ఇస్తూ..



అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

ఈనాడు డిజిటల్, అమరావతి: ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి. ఉత్సవాల ఏడో రోజు గురువారం అమ్మవారు శ్రీదుర్గాదేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చింది. వేకువన 4 గంటల నుంచి రాత్రి 11 వరకు లక్ష మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. బుధవారం మూలానక్షత్రం సందర్భంగా క్యూలైన్లు కిక్కిరిసి రాత్రి వరకూ కొనసాగాయి. వచ్చిన భక్తులందరికీ సరస్వతీదేవి దర్శనం కల్పించేందుకు త్వరితగతిన క్యూలైన్లను ముందుకెళ్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. మూలా నక్షత్రంతో పోలిస్తే గురువారం రద్దీ కొద్దిగా తగ్గింది.



అమ్మ సన్నిధిలో కోలాట నృత్యం



దుర్గమ్మ దర్శనానికి...

గుంటూరు మీదుగా ప్రత్యేక రైలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: దసరా సెలవుల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఈనెల 13వ తేదీన గుంటూరు మీదుగా సికింద్రాబాద్‌కు ప్రత్యేక రైలును నడుపుతున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఈ రైలు(07076) ఆదివారం కాకినాడలో 21.00 గంటలకు బయలుదేరి గుంటూరు మీదుగా సికింద్రాబాద్‌కు మరుసటిరోజు ఉదయం 8.30 గంటలకు చేరుతుందని పేర్కొన్నారు.

రైల్వేశాఖ ఆదుకోవాల్సిందే!

ఈనాడు – అమరావతి

- నందివెలుగు పైవంతెనకు నిధులివ్వాలని కేంద్రమంత్రిని కోరిన పెమ్మసాని
- నాటి వైకాపా పాలనలో అటకెక్కిన నిర్మాణం

గుంటూరు నగరంలోని నందివెలుగు రోడ్డులో రైలు మార్గంపై అర్ధంతరంగా ఆగిపోయిన వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయించేందుకు కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కేంద్ర రైల్వేశాఖ మంత్రికి లేఖ రాశారు. రాష్ట్ర ప్రభుత్వం వద్ద నిధులు లేనందున రైల్వే నుంచి కేటాయించి, మిగిలిన పని పూర్తి చేయాలని కోరారు. రైల్వే మంత్రితో కూడా ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నారు. ఈ నిధులొస్తే గుంటూరువాసుల కష్టాలు గట్టెక్కుతాయి. రైల్వేశాఖ నిర్మించాల్సిన భాగం పూర్తి చేసి ఏళ్లు గడుస్తున్నా.. ఆర్‌అండ్‌బీ విభాగం నిర్మించాల్సిన మిగిలిన భాగం నిధుల కొరత వల్ల ఆగిపోయింది. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చాక డాక్టర్ పెమ్మసాని వంతెనపై సమీక్షించి.. నిధుల కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.

గత వైకాపా ప్రభుత్వం నిధులివ్వక...

రైల్వేమార్గంపై ఆర్‌అండ్‌బీ, రైల్వేశాఖ సంయుక్తంగా చేపట్టిన వంతెన నిర్మాణ పనులకు రూ.31 కోట్ల అంచనాలతో 2016-17లో టెండర్లు పిలిచారు. ఒప్పందం ప్రకారం 2019 మార్చి 9 నాటికి నిర్మాణం పూర్తవ్వాలి. రైల్వేశాఖ తన పరిధి వరకు పనులు రూ. 13 కోట్లతో 2021లోనే పూర్తి చేసింది. ఆర్‌అండ్‌బీ పరిధిలో రూ. 18 కోట్లతో పనులు చేయాల్సి ఉంది. గుత్తేదారు 2018 డిసెంబరు నాటికి 25 శాతమే చేశారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చాక గుత్తేదారుకు బిల్లులివ్వలేదు. దీంతో ఆయన పనులాపేశారు. 2022లో బిల్లులు ఇవ్వడంతో ఆ సంవత్సరం అక్టోబరులో ప్రారంభించి 2023 మార్చి వరకు చేశారు. ఇందుకు సంబంధించి రూ. 5.20 కోట్ల విలువైన బిల్లులు పెట్టగా వైకాపా ప్రభుత్వం విడుదల చేయలేదు. దీంతో పనులాగిపోయాయి. ఇప్పటివరకు రూ. 10.5 కోట్ల విలువైన పనులే జరిగాయి. ఆర్‌అండ్‌బీ పరిధిలో మొత్తం 21 స్లాబులకుగాను 5 స్లాబులతో పిల్లర్లు పూర్తి చేశారు. ఇరువైపులా సర్వీసు రోడ్ల నిర్మాణం సగం చేశారు. 900 మీటర్ల డ్రెయిన్ నిర్మాణంలో 600 మీటర్లే చేశారు.



నందివెలుగు రోడ్డులో రైల్వేమార్గంపై ఆగిపోయిన వంతెన నిర్మాణం

కీలక మార్గం

మిగిలిన పనిని రైల్వేశాఖ పూర్తి చేయాలని కేంద్ర సహాయ మంత్రి చంద్రశేఖర్ రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌ను కలిసి కోరారు. అత్యంత కీలకమైన ఈ మార్గంలో వంతెన పూర్తి చేయాల్సిన అవసరాన్ని వివరించారు. జాతీయరహదారి 16 నుంచి గుంటూరు నగరంలోకి వచ్చే కీలకమార్గం. రైతుబజారు, కొల్లిశారద టోకు మార్కెట్, ఆర్టీసీ బస్టాండుకు వెళ్లడానికి ఇదే ప్రధాన మార్గం. జెండాచెట్టు ప్రాంతం, పాతగుంటూరు, వినోభానగర్, బాలాజీనగర్‌వాసులు రాకపోకలు సాగించడానికి ఇబ్బందులు పడుతున్నారు. వంతెనకు ఇరువైపులా నిర్మిస్తున్న సర్వీసు రోడ్లు పూర్తికాకపోవడంతో నిత్యం వాహనాల రద్దీతో దుమ్ము, ధూళి ఇళ్లల్లోకి చేరి తీవ్ర అవస్థలు పడుతున్నారు. రోడ్డు పక్కన ఉన్న దుకాణాల వారు మరో ప్రాంతానికి వెళ్లిపోయారు. గేటు పడితే ఇరువైపులా వాహనాల రద్దీ పెరిగి అరగంటపాటు ట్రాఫిక్‌కు అంతరాయం కలుగుతోంది.

గ్రీన్ గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణాలపై విజిలెన్స్ విచారణ ప్రారంభం

ఈనాడు, అమరావతి: వైకాపా నాయకుడు అంబటి మురళీకృష్ణకు చెందిన గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణాల్లో నిబంధనల ఉల్లంఘనపై విజిలెన్స్ విచారణ గురువారం ప్రారంభమైంది. గుంటూరు నగరంలోని పట్టాభిపురం ప్రధాన రహదారి పక్కనే నిర్మిస్తున్న ఈ భారీ బహుళ అంతస్తుల ప్లాన్లను.. క్షేత్రస్థాయిలో పనులను విజిలెన్స్ అధికారులు పరిశీలించారు. నిబంధనలను ఏవిధంగా ఉల్లంఘించారు? భవన నిర్మాణ అనుమతుల రూపేణా నగరపాలక సంస్థకు ఫీజులు చెల్లించారా? సామాజిక అవసరాల నిమిత్తం 10 శాతం స్థలాన్ని వదిలారా? లేదా? అన్న కోణాల్లో ఆరా తీశారు. వర్షం కారణంగా పరిశీలనకు ఆటంకం కలిగింది. అంతకుముందు... అవసరమైన దస్త్రాలు నగరపాలక సంస్థ నుంచి అందకపోవడంతో ప్రణాళిక విభాగ అధికారులను తమ కార్యాలయానికి పిలిపించుకుని ప్రాథమికంగా కొన్ని వివరాలు సేకరించారు. ఈ నిర్మాణాలకు పూర్తిస్థాయిలో అనుమతుల్లేవని పొన్నూరు తెదేపా ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్రకుమార్ ఆధారాలతో బయటపెట్టిన నేపథ్యంలో ప్రభుత్వం విజిలెన్స్ విచారణకు ఆదేశించిన సంగతి తెలిసిందే. రికార్డులు పూర్తిగా అందలేదని, ప్రాథమికంగా మాత్రమే నిర్మాణాలను పరిశీలించామని విజిలెన్స్‌వర్గాలు తెలిపాయి. ఇంజినీర్ల బృందంతో కొలతలు తీయించి ప్లాన్‌కు అనుగుణంగా ఉన్నాయా లేవా? నిగ్గు తేల్చి ప్రభుత్వానికి నివేదిస్తామని వివరించాయి. వీరి వెంట నగర ప్రణాళికాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు ఉన్నారు.



గ్రీన్‌గ్రేస్ అపార్ట్‌మెంట్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న విజిలెన్స్, నగరపాలక అధికారుల బృందం

నందిగం సురేష్‌పై నాటి పోలీసుల స్వామిభక్తి

రాళ్ల దాడి కేసులో పేరు చేర్చని వైనం

ఈనాడు, అమరావతి: గత వైకాపా ప్రభుత్వ పాలనలో నందిగం సురేష్ అంటే పోలీసులు ఎంతగా స్వామి భక్తి ప్రదర్శించారో ఈ ఉదంతమే ఓ నిదర్శనం. 2020లో రాజధాని గ్రామం వెలగపూడిలో రెండు సామాజికవర్గాల మధ్య చోటుచేసుకున్న రాళ్ల దాడిలో మరియమ్మ అనే వృద్ధురాలు రాయి తగిలి ప్రాణాలు కోల్పోయారు. అప్పటి బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ప్రోద్బలంతోనే ఆ దాడి జరిగిందని, ఈయన్ను మొదటి నిందితుడిగా పేర్కొంటూ మృతురాలి కుటుంబ సభ్యులు తుళ్లూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తుళ్లూరు పోలీసులు మాత్రం ఎఫ్ఐఆర్ పత్రంతోపాటు కేసు డైరీ (సీడీ)లో ఎక్కడా ఆయన పేరు నమోదు చేయకుండా స్వామి భక్తి చాటుకున్నారు. ఈ విషయంలో స్టేషన్ అధికారులపై ఆనాటి పోలీసు ఉన్నతాధికారుల తీవ్ర ఒత్తిడి పని చేసింది. తెదేపా కూటమి అధికారంలోకొచ్చాక బాధితుల వినతి మేరకు పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు.

బెయిలుపై 14న తీర్పు

గుంటూరులీగల్: నందిగం సురేష్ బెయిల్ పిటీషన్‌పై గురువారం వాదనలు ముగిశాయి. ఈ నెల 14న తీర్పు వెలువరించనున్నట్లు న్యాయమూర్తి శరత్‌బాబు తెలిపారు. నిందితుడి తరఫున న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేంద్రప్రసాద్ పోలీసుల తరఫున వాదనలు వినిపించారు.

దేవాదాయ శాఖలో అన్యమతస్థుల్ని తొలగించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖలో పని చేస్తున్న అన్య మతస్థుల్ని తొలగించాలని బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు సిరిపురపు శ్రీధర్ శర్మ కోరారు. బ్రాహ్మణ చైతన్య వేదిక రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'దేవాలయాల్లో అర్చకుల ఆగడు సంప్రదాయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ఉత్తర్వులు జారీ చేయడంపై అర్చకులు, బ్రాహ్మణ సంఘాల సభ్యులు, భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. సనాతన ధర్మం పేరుతో దేవాలయాలకు అర్చకులు, అనుకూలంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తిరుమలలో డిక్లరేషన్ ఇస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వం ద్వారా జీవో ఇవ్వడం హర్షణీయం' అని పేర్కొన్నారు. ఎంపల్లి శంకర్, వడ్లమాను ప్రసాద్, బిలుమూరు ఫణి పాల్గొన్నారు.

ఇదేం తీరు?

- ప్రయివేటు రక్షణ సిబ్బంది దురుసు ప్రవర్తన
- ఎవరికీ చెప్పుకోలేక మథనపడుతున్న రోగులు, సహాయకులు

నగరంపాలెం, న్యూస్‌టుడే

ఆరోగ్య సమస్యలతో పలు జిల్లాల నుంచి గుంటూరు జీజీహెచ్‌కు వేలాది మంది రోగులు నిత్యం వస్తుంటారు. వారికి తగిన పరీక్షలు చేసిన వైద్యులు వార్డులో చేర్చి చికిత్స అందిస్తుంటారు. వైద్యుల సేవలు బాగానే ఉన్నా.. వార్డుల్లోని ప్రయివేటు రక్షణ సిబ్బంది ప్రవర్తన రోగులను, సహాయకులను మనస్తాపానికి గురి చేస్తోంది. మాటల దాడికి దిగడం, ఒక్కోసారి భౌతిక దాడులకు పాల్పడుతుండడంతో రోగి సహాయకులు ఏం చేయాలో, ఎవరికి చెప్పాలో తెలియక మిన్నకుండిపోతున్నారు. కనీసం మానవత్వం చూపకుండా కొందరు ప్రయివేటు రక్షణ సిబ్బంది దురుసు ప్రవర్తనతో రోగుల సహాయకులు విస్తుపోతున్నారు. జీజీహెచ్‌లో మిలీనియం బ్లాక్‌తో పాటు, పాతభవనంలో 30కి పైగా వార్డులు, నాట్కో విభాగంలో ఎక్కువగా ప్రయివేటు రక్షణ సిబ్బందిగా మహిళలే ఉంటున్నారు. దీంతో వీరిని ఏమీ అనలేక మౌనంగా ఉండిపోవాల్సి వస్తోందంటున్నారు. దురుసుగా వ్యవహరించే వారిని నిలువరించాలని, లేకుంటే జీజీహెచ్ ప్రతిష్ఠ దెబ్బతింటోందని రోగుల సహాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



జీజీహెచ్ చిన్నపిల్లల విభాగంలో రోగి సహాయకుడితో గొడవకు దిగుతున్న జీజీహెచ్ ప్రయివేటు రక్షణ సిబ్బంది

రోగిని చూసేందుకు నగదు వసూలు

జీజీహెచ్‌లోని ప్రయివేటు రక్షణ సిబ్బంది ప్రవర్తన దురుసుగా ఉంటోందని పలువురు రోగులు, వారి సహాయకులు వాపోతున్నారు. కొందరి వద్ద డబ్బులు తీసుకుని రోగిని చూసేందుకు అనుమతిస్తున్నట్లు సమాచారం. కొద్ది నెలలుగా 10వ నెంబర్ ఓపీ వద్ద ఓ మహిళా రక్షణ సిబ్బంది చేయి తడిపితే గానీ వైద్యుడి వద్దకు వెళ్లనివ్వరని, రోగుల ఫిర్యాదుతో ఆమెను అక్కడి నుంచి తొలగించినట్లు సమాచారం. వారం క్రితం పిల్లల వార్డులో ఓ రోగి సహాయకుడిపై ఇద్దరు మహిళా రక్షణ సిబ్బంది అనుచితంగా ప్రవర్తించి దాడి చేసేందుకు యత్నించి, తిరిగి రోగి సహాయకుడిపైనే ఫిర్యాదు చేసినట్లు సమాచారం. మిలీనియం బ్లాక్‌లో కూడా వీరి తీరు విమర్శలకు తావిస్తోంది.

కర్కశంగా వ్యవహరిస్తున్నారు

మనవరాలికి ఆరోగ్యం బాగోకపోవడంతో ఏలూరు నుంచి గుంటూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకొచ్చా. చిన్నపిల్లల వార్డులో పాపను చేర్చడంతో సాయం చేసేందుకు వెళ్తున్న నన్ను రక్షణ సిబ్బంది అడ్డుకొని దుర్భాషలాడారు. వారితో వాదనకు దిగితే చికిత్స ఆలస్యమవుతుందని మిన్నకుండిపోయా. ఉన్నతాధికారులు వీరి వ్యవహారంపై దృష్టి సారించాలి. **- రోగి బంధువు, ఏలూరు**

మృతదేహాన్ని చూడకుండా అడ్డుకున్నారు

ఓ పాస్టర్ అనారోగ్య సమస్యతో జీజీహెచ్‌లోని ఆధునిక ఐసీయూలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు, బంధువులు మృతదేహాన్ని చూసేందుకు వార్డులోకి వెళ్తుంటే మహిళా సెక్యూరిటీ గార్డు అసభ్యంగా మాట్లాడి బయటకు గెంటివేసింది. ఉన్నతాధికారులు రక్షణ సిబ్బంది ప్రవర్తనపై నిఘా పెట్టాలి. **- ఏసోబు, నగరంపాలెం**

శిక్షణ లేకపోవడంతోనే..

ప్రయివేటు రక్షణ సిబ్బందికి కనీసం సెక్యూరిటీ విభాగంపై అవగాహన, శిక్షణ లేకపోవడంతోనే రోగుల సహాయకులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారు. గుత్తేదారుడితో మాట్లాడి పద్ధతి మార్చుకోకపోతే తప్పకుండా చర్యలు తీసుకుంటాం. వారికి వారానికో రోజు ఒక గంట శిక్షణ ఇప్పించేందుకు హెచ్‌డీఎస్ సమావేశంలో కూడా చర్చించాం. రోగుల సహాయకులతో ప్రయివేటు రక్షణ సిబ్బంది సఖ్యతగా మసలుకోవాలి.

- డాక్టర్ వై.కిరణ్‌కుమార్, జీజీహెచ్ సూపరింటెండెంట్

పత్తి రైతులకు నగదు ఇవ్వకుండా టోకరా

తాడికొండ, న్యూస్‌టుడే : కాటన్ స్పిన్నింగ్ మిల్ నడుపుతున్నామని పత్తి తీసుకుని నగదు ఇవ్వకుండా మోసం చేసిన ఘటన ఇది. పోలీసుల వివరాల మేరకు.. కుర్నూతలకు చెందిన సుబ్బారావు, జోజప్ప, హరిప్రసాద్ తమకు స్పిన్నింగ్ మిల్ ఉందని పొన్నెకల్లుకు చెందిన పత్తి దళారి రమేష్ ద్వారా రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేశారు. మొదట్లో దీని తాలూకా నగదు వెంటనే చెల్లించారు. 2022 అక్టోబరులో రమేష్ రూ.47,50,000లకు, బేజాత్‌పురానికి చెందిన లింగారావు రూ.37,00,000ల నగదుకు సంబంధించి రైతుల వద్ద పత్తి కొనిపెట్టారు. మూడు నెలల్లో డబ్బులు చెల్లిస్తామని కొనుగోలుదారులు కాలయాపన చేశారు. గ్రామ పెద్దల సమక్షంలో ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు రాసి ఇచ్చారు. తీరా ఇచ్చిన గడువు దాటే సరికి వారి చెక్కును బ్యాంకు అకౌంట్లో వేయగా బౌన్స్ అయింది. దీనిపై నిర్వాహకులను అడిగితే మీరు మాకు పత్తి అమ్మలేదు డబ్బులు ఇచ్చేది లేదంటూ దుర్భాషలాడుతూ మమ్మల్ని బెదిరించారు. దీంతో బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తాడికొండ సీఐ వాసు తెలిపారు.



LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విజయవాడ ఏరియా ఆఫీస్: 27-10-1/1, మొదటి అంతస్తు, ఉమియా నివాస్, అత్త రత్తయ్య వీధి, గవర్నర్ పేట, విజయవాడ-52002, ఫోన్: 0866-2571320.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) వారి యొక్క అధీకృత అధికారిగా ఉన్న ఈ దిగువ సంతకందారుడు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 నందు చెప్పబడిన నిబంధనలు మరియు అందలి సెక్షన్ 13(12)తో కలిపి చదవబడే విధంగా సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 3 క్రింద తమకు లభించిన అధికారములను వినియోగించుకొంటూ ఈ దిగువ చెప్పబడిన ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తములను తిరిగి చెల్లించవలసినదిగా కోరుతూ డిమాండ్ నోటీసు జారీచేసియున్నారని ఇందుమూలముగా తెలియజేయడమైనది. అయినప్పటికినీ మా నోటీసులు నందు చెప్పబడిన బకాయి మొత్తములను ఈ ఋణగ్రహీత(లు) / తనఖాదారు(లు) చెల్లింపులో విఫలమైనందున, ఈ దిగువ చెప్పబడిన సంతకందారుడు, ఈ దిగువ చెప్పిన ఆస్తులను సదరు పై చట్టం యొక్క సెక్షన్ 13(4) మరియు సెక్షన్ 14 తో కలిపి చదవబడే నిబంధన 8 క్రింద లాంఛనముగా స్వాధీనము చేసికొనియున్నారు.

లోన్ నెం. / ఋణగ్రహీత / సహ-ఋణగ్రహీత పేరు	స్థిరాస్తి వివరములు	రిజర్వుధర (రూ.)	ధరావత్తు (రిజర్వు ధరలో 10%)	బ్యాంక్ వివరములు (ధరావత్తు బదిలీ చేయవలసిన)
లోన్ ఖాతా నెం. 711400005843 శ్రీ. శ్రీనివాసరావు కాసాని (ఋణగ్రహీత) మరియు శ్రీమతి. వేద సుప్రజ కాసాని (సహ-ఋణగ్రహీత) విజయవాడ ఏరియా ఆఫీసు: ఫోన్ నెం: 9951534212 ఫోన్ నెం: 8686123959	గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు పరిధి, మంగళగిరి మండలం, నవులూరి హామ్లెట్, యర్రబాలెం గ్రామ పంచాయతీ ఏరియా, నవులూరి గ్రామం, శ్రీనగర్ కాలనీ, బ్లాక్ నెం.10, ప్లాట్ నెం.88, నమీప డోర్ నెం.10-292/2 (డీడ్ ప్రకారం), డోర్ నెం.10-283/1 (ట్యాక్ రశీదు ప్రకారం), డి.నెం.768/బి, రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం: 1941/2016, తేది 22.02.2016 ప్రకారం 277.5 చ॥గ॥ లేదా 232.02 చ॥మీ॥ స్థలంతో అందులోని క్రింది + మొదటి + రెండవ అంతస్తులు గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: 33 అ॥ వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.89, పడమర: ప్లాట్ నెం.98, ఉత్తరం: ప్లాట్ నెం.87.	రూ. 1,55,00,000	రూ. 15,50,000 (బిడ్ పెంపుదల మొత్తం రూ. 10,000/-)	Beneficiary Name: LIC Housing Finance Ltd Branch Name: AXIS BANK CENTRALIZED COLLECTION HUB Account Number:- HFLESEVWVJ05843 IFSC Code: UTIB0CCH274 Property Id:- SVWVJ05843

ఇ-వేలం యొక్క వెబ్‌సైట్	https://bankauctions.in
ఆస్తి తనిఖీ కొరకు తేది & సమయం	24.10.2024 ఉ॥ 10:00 గం॥ల నుండి సా॥ 05:00 గం॥ల మధ్యన
టెండరు / సీల్డ్ బిడ్ సమర్పించుటకు చివరి తేది	12.11.2024 సా॥ 05.00 గం॥ల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
ఇ-వేలం తేది మరియు సమయం	13.11.2024 ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 1.00 గం॥ల వరకు (with auto extension)

ఇ-వేలం ద్వారా విక్రయం చేయు పైన చెప్పబడిన అసెట్స్ / ఆస్తుల (SARFAESI, చట్టం 2002 నియమములు మరియు నిబంధనలకు లోబడి మరియు తదుపరి చెప్పిన నిబంధనలు) కొరకు జారీ చేసిన ఈ బహిరంగ ప్రకటనతో పాటుగా, ఆన్‌లైన్ విధానం ద్వారా పైన చెప్పబడిన ఆస్తిని "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే" & "అక్కడ ఏమి ఉన్నదో అదే" ప్రాతిపదిక పై కొనుగోలు చేయుటకు ఆసక్తి గల బిడ్డర్ల నుండి ఆఫర్లను ఎల్.ఐ.సి. హెచ్.ఎఫ్.ఎల్ వారు ఆహ్వానిస్తున్నారు.

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువున చెప్పబడినవి:

1) "ఎక్కడ ఏమి ఉన్నదో అలాగే, "అక్కడ ఏమి ఉన్నదో అదే", "ఏదైతే ఉన్నదో అదే" మరియు "ప్రశ్నించే వీలులేని" ప్రాతిపదిక పై మాత్రమే ఇ-వేలం నిర్వహించబడును మరియు "ఆన్‌లైన్" విధానము ద్వారా ఇ-వేలం ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ వారిచే ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారిచే నిర్వహించబడును. 2) ఆసక్తి గల బిడ్డర్లు తమ పేర్లను దయచేసి మా పోర్టల్ https://bankauctions.in నందు నమోదు చేసుకొనవలెను మరియు వారి యొక్క యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను ఉచితముగా పొందవచ్చును. ఇ-వేలం విధానం ద్వారా పాల్గొనుటకు ఆన్‌లైన్ శిక్షణ కొరకు ఆసక్తి గల అర్హత కలిగిన బిడ్డర్లు మా సర్వీసు ప్రొవైడరు M/s. 4Closure వారిని సంప్రదించవచ్చును. సంప్రదించవలసిన వ్యక్తి: శ్రీ టి. జయప్రకాశ్ రెడ్డి, ఫోన్: 8142000064, ఇ-మెయిల్ ఐడి: prakash@Bankauctions.in & info@bankauctions.in. 3) ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "M/s. 4Closure" వారి https://bankauctions.in వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును. 4) ఇతర వివరములకు సంప్రదించండి. ఫోన్: 9440159593 & 8792853764

తేది: 10.10.2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, ఎల్ఐసి హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

కెనరా బ్యాంక్ Canara Bank

(భారత ప్రభుత్వరంగ సంస్థ) సిండికేట్ Syndicate — A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
రికవరీ సెక్షన్, జె.కె.సి. కాలేజ్ రోడ్డు, 5వ లైను, విజయపురి, గుంటూరు-6. ఫోన్: 9492758257, 8019308696

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 13.11.2024న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది: 13-11-2024, ఉ॥ 10.30 గం.ల నుండి ఉ॥ 11.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా కెనరా బ్యాంక్ ఖాతా నెం. 209272434, తేది: 12.11.2024, సా॥ 4.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

కెనరా బ్యాంక్, పర్చూరు బ్రాంచ్ (6755), ఫోన్: 9491317005

1. ఋణగ్రహీత(లు): శ్రీ మంచికలపాటి శివరామకృష్ణ. తేది.30.09.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 33,25,162/- + తదుపరి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ఐటమ్ నెం-1: ప్రకాశం జిల్లా, పర్చూరు ఎస్ఆర్ఒ, పర్చూరు మండలం, నూతలపాడు గ్రామం, సమీప డోర్ నెం. 6-22, సర్వే నెం.224-2 నందు మొత్తం 83 చ॥గ॥ విస్తీర్ణం గల స్థలం తరువాత కొలతల ప్రకారం 77 చ॥గ॥ లేదా 64.08 చ॥మీ॥. హద్దులు: తూర్పు: మంచికలపాటి శ్రీవల్లి స్థలం – 33.3 అ॥లు, దక్షిణం: పంచాయతీ బజారు –21.60 అ॥లు, పశ్చిమం: శ్రీనివాసుల నారాయణాచార్యులు ప్రహరీ గోడ వరకు చూరు స్థలం–32.6 అ॥లు, ఉత్తరం: కొంత మేర 2వ ఐటమ్ మరియు మంచికలపాటి శ్రీవల్లి – 24.6 అ॥లు. ఐటమ్ నెం-2: ప్రకాశం జిల్లా, పర్చూరు ఎస్ఆర్ఒ, పర్చూరు మండలం, నూతలపాడు గ్రామం, సమీప డోర్ నెం. 6-22, సర్వే నెం.224-2 నందు మొత్తం 31 ¼ చ॥గ॥ లేదా 26.25 చ॥మీ॥. హద్దులు: తూర్పు : మంచికలపాటి శ్రీవల్లి స్థలం–51.4 అ॥లు, దక్షిణం: 1వ ఐటమ్ – 5.6 అ॥లు, పశ్చిమం: శ్రీనివాసుల నారాయణాచార్యులు ప్రహరీ గోడ వరకు చురు స్థలం – 51.4 అ॥లు, ఉత్తరం: 3వ ఐటమ్ స్థలం –5.6 అ॥లు. ఐటమ్ నెం-3: ప్రకాశం జిల్లా, పర్చూరు ఎస్ఆర్ఒ, పర్చూరు మండలం, నూతలపాడు గ్రామం, సమీప డోర్ నెం. 6-22, సర్వే నెం.224-2 నందు మొత్తం 12 ½ చ॥గ॥ లేదా 10.5 చ॥మీ॥. హద్దులు: తూర్పు : మంచికలపాటి శ్రీవల్లి స్థలం – 41.0 అడుగులు, దక్షిణం: 2వ ఐటమ్ 5.6 [illegible]
రిజర్వు ధర రూ. 43,20,000/- ధరావత్తు మొత్తం రూ. 4,32,000/-

కెనరా బ్యాంక్, తంగేడుమల్లి బ్రాంచ్ (13698), ఫోన్: 9440905312

2. ఋణగ్రహీత(లు): [illegible] తేది. 30.09.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 5,70,787/- + [illegible]
రిజర్వు ధర రూ. 10,69,200/- ధరావత్తు మొత్తం రూ. 1,07,000/-

కెనరా బ్యాంక్, తెనాలి-II బ్రాంచ్ (13272), ఫోన్: 9440905143

3. ఋణగ్రహీత(లు): [illegible] తేది. 30.09.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 30,46,845/- + [illegible]
రిజర్వు ధర రూ. 28,26,000/- ధరావత్తు మొత్తం రూ. 2,83,000/-

కెనరా బ్యాంక్, ఎ.సి. కాలేజ్ బ్రాంచ్ (13279), ఫోన్: 9440905165

4. ఋణగ్రహీత(లు): [illegible] తేది 30.09.2024 నాటికి బకాయి మొత్తం: రూ. 4,70,616/- + [illegible]
రిజర్వు ధర రూ. 84,00,000/- ధరావత్తు మొత్తం రూ. 8,40,000/-

అమ్మకానికి సంబంధించిన వివరణాత్మక నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో [illegible] మెసర్స్ పీఎస్‌బీ అలయన్స్ (Ebkray), వెబ్‌సైట్ https://ebkray.in హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.ebkray@psballiance.com.

తేది: 09.10.2024, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

15 రోజుల్లో సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన

జిల్లాపరిషత్తు (గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఉపాధ్యాయుల పీఎఫ్ సమస్యలు 15 రోజుల్లో పరిష్కరించకుంటే జిల్లాపరిషత్తు కార్యాలయం ఎదుట ఆందోళన చేపడతామని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు కె.బసవలింగారావు అన్నారు. జిల్లా పరిషత్తు కార్యాలయంలో సీఈవో వి.జ్యోతిబసును బసవలింగారావు ఆధ్వర్యంలో ఏపీటీఎఫ్ నాయకులు గురువారం కలిసి పీఎఫ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రతి నెలా జీతం నుంచి చెల్లించే పీఎఫ్ చందాలు ఉపాధ్యాయుల ఖాతాలో జమ చేయడంలో.. ఏడాదిపాటి జమ చేయడంలో జాప్యం చేస్తున్నారని తెలిపారు. రుణం పొందేందుకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ఉపాధ్యాయులు మిస్సింగ్ క్రెడిట్స్ ఇవ్వకపోవడంతో రూ.40 వేల నుంచి రూ.లక్ష వరకు వడ్డీరూపంలో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను గతంలో పని చేసిన సీఈవో, కార్యాలయ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. మొత్తం 11 సమస్యలు సకాలంలో పరిష్కరించాలని, లేకపోతే ఈ నెలాఖరులో జడ్పీ కార్యాలయం ఎదుట ప్రత్యక్ష ఆందోళన చేపడతామని స్పష్టం చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖాలీద్, ఉపాధ్యక్షుడు పి.నాగశివన్నారాయణ, జిల్లా కౌన్సెలర్లు ఎం.శ్రీనివాసరావు, ఆర్.బాలరాజు, శివరామకృష్ణ ఉన్నారు.



జడ్పీ సీఈవో జ్యోతిబసుకు వినతిపత్రం అందజేస్తున్న బసవలింగారావు, నాయకులు

బాధాతప్త హృదయాలతో వీడ్కోలు

విజయవాడ (సీతారాపురం), న్యూస్‌టుడే : కుటుంబ సభ్యులు, బంధువులు, వివిధ రంగాల ప్రముఖలు బాధాతప్త హృదయాలతో... ఏపీ బార్ కౌన్సెల్ సభ్యుడు సుంకర రాజేంద్రప్రసాద్ సతీమణి, సామాజిక కార్యకర్త గుళ్లపల్లి జ్యోత్స్న (55)కు అంతిమ వీడ్కోలు పలికారు. ప్రముఖులంతా తరలివచ్చి రాజేంద్రప్రసాద్‌ను, కుటుంబ సభ్యులను ఓదార్చారు. రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో జ్యోత్స్న మృతిచెందిన విషయం తెలిసిందే. విజయవాడ, సీతారాంపురంలోని సుంకర రాజేంద్రప్రసాద్ ఇంటి వద్ద నుంచి అంతిమ యాత్ర నిర్వహించారు. అనంతరం ఆమె పార్థివదేహాన్ని మంగళగిరిలోని ఎన్ఆర్ఐ ఆసుపత్రికి అప్పగించారు. ఈ ప్రదర్శనలో.. జ్యోత్స్న ఆశయాలు సాధిస్తామని దారిపొడవునా నినాదాలు చేశారు. కోర్టుల భవన సముదాయం వద్ద న్యాయవాదులు పూలమాలలువేసి నివాళులర్పించారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, పర్వతనేని ప్రభాస్, పోతిన మహేష్ తదితరులు అంజలి ఘటించారు. అనంతరం ఎంబీవీకే భవన్ వద్దకు చేరిన జ్యోత్స్న భౌతికకాయానికి సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు, ఎంఏ బేబి, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సీపీఎం పూర్వ రాష్ట్ర కార్యదర్శి పి.మధు, కేంద్ర కమిటీ సభ్యులు ఎం.ఎ.గఫూర్ తదితరులు అంజలిఘటించారు. విద్యార్థి ఉద్యమం, శ్రామిక మహిళా ఉద్యమం, సీఐటీయూ, సీపీఎం.. ఇలా అనేక ఉద్యమాల్లో జ్యోత్స్న విశేష సేవలందించారని గుర్తు చేసుకున్నారు. మహిళా హక్కులపై అవగాహన, చైతన్య కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. అంతిమయాత్ర వాహనంలో సుంకర రాజేంద్రప్రసాద్‌తో పాటు కుమారులు, కోడళ్లు, ఇతర కుటుంబ సభ్యులతోపాటు సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు చిగురుపాటి బాబూరావు తదితరులు ఉన్నారు. సీపీఎం, ఐద్వా, బాలోత్సవ్ భవన్ కమిటీ, రైతు సంఘం, సాహితీ స్రవంతి, ఎస్ఎఫ్ఐ, డప్పు కళాకారుల సంఘం, విజయవాడ బార్ కౌన్సిల్, వ్యాపారులు ఇలా అన్ని వర్గాల ప్రముఖులు, నాయకులు, సామాజిక కార్యకర్తలు తరలివచ్చి అంతిమ వీడ్కోలు పలికారు.



జ్యోత్స్న పార్థివదేహాన్ని విజయవాడలోని స్వగృహం నుంచి ఎన్ఆర్ఐ వైద్య కళాశాలకు తీసుకెళ్తున్న కుటుంబ సభ్యులు, బంధువులు, అభిమానులు

'వరద బాధితుల నిధుల కేటాయింపులో కేంద్రం నిర్లక్ష్యధోరణి'

పట్నంబజారు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం వరద బాధితుల సహాయార్థం రాష్ట్రానికి నిధుల కేటాయింపులో నిర్లక్ష్యవైఖరి ప్రదర్శిస్తుందని పీసీసీ మాజీ అధ్యక్షుడు సాకే శైలజానాథ్ విమర్శించారు. స్థానిక రాజీవ్‌గాంధీభవన్‌లో గురువారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ప్రత్యేక హోదా విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాటవేత ధోరణిగా వ్యవహరిస్తున్నాయన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపటం లేదని ఆయన ఆరోపించారు. పండుగల సీజన్‌లో నిత్యావసర సరకుల ధరలు చుక్కల్ని తాకుతున్నా ప్రధాని మోదీ పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చిలకా విజయ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం తీరుపై ప్రజల్లో అసంతృప్తి ఉందన్నారు. మాజీ ఎమ్మెల్యే లింగంశెట్టి ఈశ్వరరావు, నాయకులు కొరివి వినయ్‌కుమార్, గడ్డం పాల్ విజయకుమార్, చందు సాంబశివరావు, వాల్మీకి శ్రీను, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

వీఏఏలకు ఏఈవోలుగా పదోన్నతి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జిల్లాలోని సచివాలయాల్లో పని చేస్తున్న వీఏఏ(విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్)లు పలువురికి ఏఈవో(వ్యవసాయ విస్తరణ అధికారి)గా పదోన్నతులు కల్పిస్తూ జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్నా వెంకటేశ్వర్లు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా వ్యాప్తంగా 50 మందికి వీఏఏ నుంచి ఏఈవోలుగా పదోన్నతి కల్పిస్తూ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రముఖ వ్యాపారవేత్త రతన్‌టాటాకు నివాళి

తాడేపల్లి, న్యూస్‌టుడే : ప్రముఖ వ్యాపారవేత్త, టాటాసన్స్ మాజీ ఛైర్మన్ రతన్‌టాటా మృతి పట్ల మంత్రి నారా లోకేశ్ సంతాపం తెలిపారు. ఈ మేరకు ఉండవల్లి నివాసంలో టాటా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మంగళగిరి ఎకో పార్కులో మంగళగిరి వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు.



టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి లోకేశ్

ఎవరెస్ట్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థుల పయనం

తుళ్లూరు, న్యూస్‌టుడే : ఎవరెస్ట్ బేస్ క్యాంప్ అధిరోహణకు ఎస్ఆర్ఎం విద్యార్థులు గురువారం బయలుదేరారు. ఈ మేరకు వర్సిటీలో రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్‌కుమార్ జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. ఇందులో పాల్గొంటున్న విద్యార్థులు, అధ్యాపకులను, దీన్ని రూపకల్పన చేసిన డైరెక్టర్ డా. సిద్ధార్థ్ శంకర్ త్రిపాఠి అభినందించారు. డీన్ డా. భరద్వాజ్, డైరెక్టర్లు పాల్గొన్నారు.



యాత్రలో పాల్గొంటున్న బృందంతో రిజిస్ట్రార్, డీన్‌లు

దివ్యాంగులకు పబ్బరాజు ట్రస్ట్ సేవలు అభినందనీయం



పురస్కారాలందుకున్న రాజశేఖర్, దయాల్‌సింగ్ పన్వార్‌లతో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, లక్ష్మారెడ్డి తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: శ్రీపబ్బరాజు సాయి దివ్య జన సేవా సమితి అంధులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు అన్నారు. బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలోని కల్యాణ మండపంలో గురువారం జరిగిన సభలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ విశ్రాంత తహసీల్దార్ పబ్బరాజు వెంకటేశ్వరరావు అంధులకు విద్య అందించాలన్న ఉన్నత ఆశయంతో సేవా సమితిని స్థాపించారని కొనియాడారు. జనచైతన్య వేదిక అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పబ్బరాజు మరణానంతరం ఆయన పేరుతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు. పబ్బరాజు వెంకటేశ్వరరావు, రాజ్యలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ ఛైర్మన్ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ దివ్యాంగులు, అంధుల సేవలో నిమగ్నమైనవారికి, దివ్యాంగులై ఉన్నత ఉద్యోగం పొందిన వారికి రూ.లక్ష చొప్పున పురస్కారాలు అందిస్తున్నామన్నారు. [illegible] రాజశేఖర్, [illegible] దయాల్‌సింగ్ పన్వార్(జర్మన్)లకు జాతీయ పురస్కారాలు అందజేశారు. అధ్యాపకుడు రావి మోహనరావు(చీరాల) రూ.లక్ష చెక్కు సమితికి విరాళంగా అందించారు. పూర్వ రిజిస్ట్రార్ రంగయ్య, పబ్బరాజు కుమారుడు వెంకటరమణమూర్తి, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ దీక్షిత్, సేవా సమితి కార్యదర్శి మూర్తి, అవగాహన కార్యదర్శి శివరామిరెడ్డి పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ కె.యస్.హెచ్.శాస్త్రి (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.+91 89784 80704
ఆస్తి తనిఖీ కొరకు : 99204 59242

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఇ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు: 1) మెస్సర్స్ వెంకటేశ్వర టొబాకో కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్టనర్: శ్రీ తాటిపర్తి రమణారెడ్డి, ఫ్లాట్ నెం.201, శ్రీ గోపాల నివాస్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, కామశాస్త్రి వీధి, సంతపేట, ఒంగోలు-523002, 2) మెస్సర్స్ వెంకటేశ్వర టొబాకో కంపెనీ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్టనర్: శ్రీమతి గంటా కనక దుర్గ, భర్త: చంద్రశేఖర్, తిమ్మాపురం గ్రామం, ద్వారకాతిరుమల మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534426, 3) శ్రీమతి షేక్ ముంతాజ్, భర్త: శ్రీ ఫీరుల్లాహ్ హుస్సేన్ (లేటు) (శ్రీ ఫీరుల్లాహ్ హుస్సేన్ యొక్క చట్టపరమైన వారసులు), నెం.14-101, చందోలు గ్రామం, పివి పాలెం మండలం, గుంటూరు జిల్లా-522311, 4) శ్రీమతి సయ్యద్ నసీరున్, తండ్రి : శ్రీ ఫీరుల్లాహ్ హుస్సేన్ (లేటు) (శ్రీ ఫీరుల్లాహ్ హుస్సేన్ యొక్క చట్టపరమైన వారసులు), నెం.14-101, చందోలు గ్రామం, పివి పాలెం మండలం, గుంటూరు జిల్లా, 5) శ్రీ సయ్యద్ నజీరున్, తండ్రి : శ్రీ ఫీరుల్లాహ్ హుస్సేన్ (లేటు) (శ్రీ ఫీరుల్లాహ్ హుస్సేన్ యొక్క చట్టపరమైన వారసులు), నెం.14-101, చందోలు గ్రామం, పివి పాలెం [illegible]

ఆస్తి నెం.1: [illegible]
రిజర్వు ధర: రూ. 40,48,000/- ధరావత్తు: రూ. 4,04,800/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

ఆస్తి నెం.2: [illegible]
రిజర్వు ధర: రూ. 36,23,000/- ధరావత్తు: రూ. 3,62,300/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

ఆస్తి నెం.3: [illegible]
రిజర్వు ధర: రూ. 49,12,000/- ధరావత్తు: రూ. 4,91,200/- బిడ్ పెంపుదల: రూ. 10,000/-

ఇ-వేలం తేది: 29-10-2024 సమయం: ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు: [illegible]

తేది: 10-10-2024, ప్రదేశం: విజయవాడ — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

? తాడికొండలోని జెండా చెట్టు సమీపంలో వ్యర్థాలు పేరుకు పోయి దుర్వాసన వస్తోంది. దీంతో అటుగా రాకపోకలకు ఇబ్బం దిగా ఉంది. - వాసు, గ్రామస్థుడు

✔ పారిశుద్ధ్య కార్మికులతో వాటిని తొలగిస్తాం. ప్రయాణికులకు ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకుంటాం.

? తాడికొండ సత్యసాయి పాఠశాల మైదానం పక్కన చెత్త చెదారం పేరుకుపోయింది. దీంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. - ప్రభు, గ్రామస్థుడు

✔ చెత్తను తొలగించి క్లోరినేషన్ చేయిస్తాం. వ్యర్థాలు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం.

- హరిబాబు, పంచాయతీ కార్యదర్శి, తాడికొండ

- న్యూస్‌టుడే, తాడికొండ

? అనంతవరప్పాడులో ఎస్సీ కాలనీవాసులకు శ్మశాన వాటిక లేదు. దీంతో గ్రామానికి కిలో మీటరు దూరంలో ఉన్న కొండ వాగు కట్టపై తరలించి అక్కడ అంత్యక్రియలు నిర్మించుకోవాల్సి వస్తోంది. - మోహన్‌రావు, గ్రామస్థుడు

✔ ఎస్సీ కాలనీ వాసులందరూ ఉపయోగించుకునేందుకు అవస రమైన శ్మశానం వారం రోజుల్లో ఏర్పాటు చేయబోతున్నాం.

- వెంకటరావు, సర్పంచి, అనంతవరప్పాడు

? వింజనంపాడు ఒకటో వార్డులో మురుగు కాలువలు నిర్మించ లేదు. దీనివల్ల గ్రామంలో ఈగలు, దోమల సమస్య ఎక్కువగా ఉంది. - నాగేశ్వరరావు, గ్రామస్థుడు

✔ త్వరలోనే మురికి కాలువలు నిర్మిస్తాం. పారుదలకు ఇబ్బం దులు లేకుండా చేస్తాం. - నార్నె సాంబశివరావు, ఇన్‌ఛార్జి సర్పంచి, వింజనంపాడు

- న్యూస్‌టుడే, వట్టిచెరుకూరు

స్పందనకు వందనం

తుళ్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని వెంకటపాలెం ప్రాథమిక పాఠశాలలో విద్యా ర్థులు చేతులు శుభ్రం చేసుకోవడానికి కుళా యిలు లేవని 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో వచ్చిన వార్తకు సీఆర్డీఏ అధికారులు స్పందించారు. గురువారం పాఠశాలలో నూతన కుళా యిలు ఏర్పాటు చేశారు. అదే విధంగా వాడుక నీరు బయటకు వెళ్లే విధంగా సిమ్మెంటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.



పేదలకు నూతన వస్త్రాలు అందిస్తున్న శ్రీనివాస్

సనాతన ధర్మం జీవితానికి ఒక మార్గం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : సనాతన ధర్మం మానవ జీవితానికి ఒక మార్గమని హిందూ దేవాలయాల ధర్మ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు దర్శనపు శ్రీనివాస్ అన్నారు. బుడంపాడు మాకినేని పెదరత్తయ్య ఎస్టీ కాలనీలో పోలేరమ్మ తల్లి ఆలయంలో అమ్మవారికి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలకు నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భాజపా సభ్యత్వ నమోదు ప్రారంభం

మంగళగిరి, న్యూస్‌టుడే : మంగళగిరి పాత బస్‌స్టాండ్ కూడలిలో భాజపా సభ్యత్వ నమోదు కోసం ఏర్పాటు చేసిన కేంద్రాన్ని భాజపా యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు వంశీకృష్ణ గురువారం ప్రారంభించారు. అనంతరం కార్యకర్తలకు ఆన్‌లైన్‌లో సభ్యత్వాన్ని నమోదు చేయించారు.

ధ్యాన దసరా పేరుతో ఉచిత కార్యశాల

తాడేపల్లి, న్యూస్‌టుడే : తాడేపల్లి మహానాడులోని మానస సరోవర ధ్యాన ఆశ్రమంలో ఈ నెల 12, 13 తేదీల్లో ధ్యాన దసరా పేరుతో రెండు రోజులు ఉచిత కార్యశాల నిర్వహిస్తున్నట్లు ఆశ్రమ వ్యవస్థాపకులు కళ్లం రామిరెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.

ఇతరులకు సాయం చేస్తూ జీవించండి

దుగ్గిరాల, న్యూస్‌టుడే : దేవుడు మనకు జన్మనిచ్చింది ఇతరుల పట్ల మానవత్వంతో బ్రతకమనేని అందువల్ల మత రహితంగా ఇతరులకు సహాయం చేస్తూ జీవించాలని కడప అమీన్‌పీర్ దర్గా 11వ పీఠాధిపతి సయ్యద్‌షా ఆరిఫుల్లా అన్నారు. ఆయన గురువారం స్థానిక అలీనగర్‌లో ముస్లింలతో సమావేశమయ్యారు. నవంబర్ 16 నుంచి 20 వరకూ కడప పెద దర్గా వద్ద జరగనున్న ఉరుసు మహోత్సవానికి తరలి రావాలని ఆహ్వానించారు.

ప్రభుత్వం అండతో బాధితులకు భరోసా

తుళ్లూరు, న్యూస్‌టుడే

గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కృష్ణా నదికి వచ్చిన వరదల కారణంగా నష్టపోయిన బాధితులకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచింది. తుళ్లూరు మండలంలో కృష్ణానది లంక గ్రామాల్లో ఉన్న ప్రజలకు యుద్ధప్రాతిపదికన అన్ని సహాయ సహకారాలు అందించింది. రాత్రి పగలు అని తేడా లేకుండా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎస్పీ.సతీష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాగం నిర్విరామంగా లంక గ్రామాల్లో పని చేసింది. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు, రెవెన్యూ, పంచాయతీ, పోలీసులు అధికారులు, సిబ్బంది పడవల సహాయంతో వరద బాధితులను క్షేమంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

హెలీకాప్టర్ సాయంతో..

కృష్ణానదిలో 11 లక్షలకు పైగా వరద ప్రవాహం వస్తున్న సమయంలో రాయపూడి పెదలంక గ్రామం నుంచి పలువురికి హెలీకాప్టర్ సాయంతో రక్షించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం, తుళ్లూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన వసతి, ఇతర సదుపాయాలు కల్పించారు. పశువులకు దాణా, పశుగ్రాసం అందించేందుకు చర్యలు చేపట్టారు. తుళ్లూరు మండలంలోని మొత్తం 14 గ్రామాల్లో 1,373 బాధిత కుటుంబాలకు 39,125 కిలోల బియ్యం, కందిపప్పు, పామాయిల్, పంచదార, ఉల్లిపాయలు, బంగాళ దుంపలు పంపిణీ చేశారు. ఇందులో 192 మత్స్యకార కుటుంబాలు ఉన్నాయి.

బాసటగా నిలిచింది

మండలంలోని బోరుపాలెం, హరిశ్చంద్రపురం, అబ్బురాజుపాలెం, మల్కాపురం, రాయపూడి, పెదలంక, తుళ్లూరు, ఉద్దండరాయునిపాలెం లంక, వెలగపూడి, వెంకటపాలెం, తాళ్లాయపాలెం, వెలగపూడి గ్రామాల్లో భారీ వర్షాలు పడి వరదలకు దెబ్బతిన్న పూరి గుడిశెలు, పక్కా, కచ్చా గృహాలకు నష్టాన్ని బట్టి 1039 మందికి రు. 10 వేల చొప్పున ప్రభుత్వం నష్ట పరిహారం అందించింది. పూర్తిగా నివాసాలు కోల్పోయిన వారికి మరికొంత సాయం అందించనున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని ఎనిమిది గ్రామాలకు చెందిన 487 మంది రైతులకు పంటలు దెబ్బతిన్న 788 ఎకరాలకు ప్రభుత్వం 10 వేల చొప్పున అందించి ఆదుకుంది. బాధితులకు త్వరితగతిన కూటమి ప్రభుత్వం సాయమందించి బాసటగా నిలుస్తుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



ప్రజలను పడవలో తరలిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది (పాతచిత్రం)



సాయం చెల్లింపుపై హర్షం వ్యక్తం చేస్తున్న స్థానికులు



వరద బాధితులను సురక్షిత ప్రాంతాలకు చేరవేస్తున్న హెలికాప్టర్ (పాత చిత్రం)

సకాలంలో స్పందించారు

కృష్ణానదికి వచ్చిన భారీ వరదకి రాయపూడి పెదలంక గ్రామం మొత్తం మునిగిపోయింది. ఇళ్లన్నీ నీట మునిగాయి. పశువులు, కోళ్లు, పంటలు వరద నీటిలో కొట్టుకుపోయాయి. ప్రభుత్వం సకాలంలో స్పందించి బాధితులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకుంది.

– నాగరాజు, రైతు, రాయపూడి పెదలంక

టిడ్కో గృహం మంజూరు చేయాలి

తాళ్లాయపాలెం లంకలో నది ఒడ్డున ఉన్న మా పూరిల్లు వరదల్లో కొట్టుకుపోయింది. కట్టుబట్టలతో గ్రామంలోని చర్చి పార్కింగ్ స్థలంలో కొన్ని రోజులు తల దాచుకున్నాం. ప్రభుత్వ అధికారులు వివరాలు నమోదు చేసుకుని వెళ్లారు. ప్రభుత్వం వరద సహాయంగా రు.10 వేలు అందించింది. నేను హీమోఫీలియా వ్యాధితో బాధపడుతున్నాను. ప్రభుత్వం మా కుటుంబానికి టిడ్కో గృహం మంజూరు చేయాలని కోరుతున్నాం.

– రాము, తాళ్లాయపాలెం లంక

అధికారుల విచారణ



బాధిత మహిళలతో మాట్లాడుతున్న ఏపీఎమ్ లాజర్, సీసీ సుబ్బారావు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : సూక్ష్మ ఆర్థిక రుణ సంస్థల బాధితులైన మహిళలతో డీఆర్‌డీఏ-వెలుగు ఏపీఎమ్ వి.లాజర్, సీసీ సుబ్బారావు గురువారం విచారణ చేపట్టారు. మండలంలో కూలీ పనులు చేసుకునే వారు రుణ సంస్థ బాధితులుగా మారుతున్నారని ఈ నెల 9న పత్రికల్లో ప్రచురితమైన కథనాలకు డీఆర్‌డీఏ పీడీ టీవీ విజయలక్ష్మి స్పందించి విచారణ చేపట్టి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ మేరకు ప్రత్తిపాడులో బాధిత మహిళలతో ఏపీఎమ్, సీసీ మాట్లాడారు. ఏప రుణ సంస్థల నుంచి ఎంత తీసుకున్నారూ?...చెల్లింపుల విధానంపై తగిన వివరాలను నమోదు చేసుకున్నారు. ఆ నివేదికను పీడీకి అందించారు.

విజిలెన్స్ విచారణ జరపాలి

మేడికొండూరు, న్యూస్‌టుడే : పంట నష్ట పరిహారం సొమ్ము కుంభకోణం విషయంలో నిగ్గు తేల్చాలని ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో పరిపాలనాధికారి నాగలక్ష్మిని ఆయన గురువారం కలిసి మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు మేడికొండూరు మండలంలో పత్తి పంట దెబ్బతిందని, దీనిపై ప్రభుత్వం కలగజేసుకుని పరిహారం సొమ్ము విడుదల చేసిందన్నారు. ఈ నేపథ్యంలో యలవర్తిపాడు పరిధిలో పరిహారం సొమ్ము లక్షల్లో పక్కదారి పట్టిందని తెలిపారు. దీనిపై విజిలెన్స్ విచారణ జరపాలని తెలిపారు.

జాతీయ రహదారిపై నిలిచిన ట్రాఫిక్

కృష్ణలంక: విజయవాడ బస్సు స్టేషన్ నుంచి కనకదుర్గమ్మ వారధి వరకూ గంటల పాటు ట్రాఫిక్ నిలిచిపోవడంతో ప్రజలు నరకాన్ని చవిచూడాల్సి వచ్చింది. గురువారం ఉదయం 10.30 గంటల సమయంలో గుంటూరు వైపునకు వెళ్లే వారధి మార్గం 3వ పిల్లరు వద్ద ఇంధనం అయిపోవడంతో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు నిలిచిపోయింది. దీంతో డ్రైవర్ బస్సుకు తాళం వేసి ఆయిల్ తెచ్చుకునేందుకు వెళ్లాడు. అదే సమయంలో వారధి మధ్య భాగాన మరమ్మతుకు లోనైన ఒక కారు నిలిచిపోయింది. ఇదే సమయంలో వారధి చివరి భాగంలో ముందు వెళుతున్న కారును వెనుక నుంచి వచ్చిన కారు ఢీకొట్టడంతో డ్రైవర్ల మధ్య వాగ్వాదం నెలకొంది. దీంతో కృష్ణలంక జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించి బస్సు స్టేషన్ వరకూ వాహనాలు బారులు తీరాయి. ట్రాఫిక్‌లో కొన్ని అంబులెన్స్‌లు సైతం ఇరుక్కుపోగా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేందుకు పోలీసులకు 3 గంటలకు పైగా సమయం పట్టింది. ఆ సమయంలో వాహనదారులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు.



వారధిపై నిలిచిన ట్రావెల్స్ బస్సు

పోలేరమ్మకు వెండి కిరీటం బహూకరణ



మండలంలోని కొండపాటూరు పోలేరమ్మ తల్లి ఆలయంలో దాతలు వెండి కిరీటం గురువారం అందజేశారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన దాత నున్న రాంబాబు 421 గ్రాముల కిరీటాన్ని ఈవో సురేష్‌బాబుకు అందజేశారు. - న్యూస్‌టుడే, కాకుమాను

విద్యుత్తు చౌర్యం నేరం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే : విద్యుత్తు చౌర్యం చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆ శాఖ విజిలెన్సు ఈఈలు సీహెచ్.వెంకటేశ్వరరావు, రమేశ్ చెప్పారు. మండలంలో గురువారం పలువురు అధికారులు, సిబ్బంది 2431 విద్యుత్తు మీటర్లను తనిఖీలు చేశారు. 65 అదనపు లోడు కేసులు నమోదు చేసి రూ.2.35 లక్షల జరిమానా విధించామన్నారు. మాల్ ప్రాక్టీసు, విద్యుత్తు చౌర్యం చేసినట్లు 9 కేసులు నమోదు చేసి రూ.25 వేల అపరాధ రుసుము విధించినట్లు ఈఈలు చెప్పారు.

పొలం తిరిగి ఇప్పించాలని వినతి

మేడికొండూరు, న్యూస్‌టుడే: మేడికొండూరు తహసీల్దారు కల్యాణికి గురువారం కొంత మంది వినతిపత్రం అందించారు. మండలంలోని పేరేచర్ల కైలాసగిరి రోడ్డులో కళ్లెవరపు నాగయ్యకు చెందిన వారసులుగా ఉన్న తమకు సర్వే నంబర్ 550, 551, 554, 555లో మొత్తం 16.63 ఎకరాల పొలం ఉందని తెలిపారు. పూర్వం నుంచి ఆ భూమి వారి ఆధీనంలో ఉందన్నారు. ఈ క్రమంలో నాగయ్య వారసుల్లో ఒకరు మిగిలిన వారికి తెలియకుండా వారి సంతకాలు ఫోర్జరీ చేసి ఆ పొలాన్ని విక్రయించాడన్నారు. దీన్ని మొత్తం నలుగురు వ్యక్తులు కొనుగోలు చేసినట్లు తెలిసిందన్నారు. ఆ పొలం వద్దకు వెళ్తే సదరు వ్యక్తులు భయపెడుతున్నారని వాపోయారు. ఈ నేపథ్యంలో ఆస్తిని నిజమైన వారసులుగా ఉన్న తమకు ఇప్పించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు.

ఇసుక అక్రమ రవాణా జరిపితే చర్యలు

తుళ్లూరు, న్యూస్‌టుడే : మండలంలోని లింగాయపాలెం స్టాక్ పాయింట్, బోరుపాలెం, ఉద్దండరాయునిపాలెం ఇసుక అక్రమ రవాణా జరుగుతుందని స్థానికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం ఉద్దండరాయునిపాలెం ఇసుక రీచ్‌కు వెళ్లే మార్గంలో తుళ్లూరు సీఐ గంగా వెంకటేశ్వర్లు జేసీబీతో గోతులు తీయించారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమ ఇసుక తవ్వకాలు జరిపినా, అనుమతులు లేకుండా రవాణా చేసినా తగు చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ సుజాత హెచ్చరించారు.



తుళ్లూరు: వెంకటపాలెంలో



ప్రత్తిపాడులో..



పెదనందిపాడులో..




పాత మంగళగిరిలో..



తాడేపల్లి సీతానగరం కొండపై..



దుగ్గిరాల: చింతలపూడిలో..



లాలుపురంలో..

దుర్గాదేవీ నమోస్తుతే..

దేవీ నవరాత్రి ఉత్సవాలు మంగళగిరి, తాడికొండ, ప్రత్తిపాడు నియోజకవర్గాల్లో వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో గురువారం అమ్మవారిని దుర్గాదేవిగా అలంకరించారు. పలువురు భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

- న్యూస్‌టుడే, బృందం



కొండపాటూరులో చిన్నారులకు కుమారి పూజ



ముట్లూరులో..

గ్రామాల్లో ఆదాయ వనరులపై దృష్టి

పెదనందిపాడు, న్యూస్‌టుడే : గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు ఆదాయ వనరులు ఏర్పాటు చేయాలని ఈవోపీఆర్డీ వరూధుని అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గత రెండ్రోజుల జరుగుతున్న శిక్షణ గురువారంతో ముగిసింది. ఎంపీడీవో శ్రీలక్ష్మీ, ఏవో స్వామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఎంపీడీవో రమేష్ బాబు, ఈవోపీఆర్డీ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే : ఫిరంగిపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ జిల్లా కో-ఆర్డినేటర్ మోహన్‌బాబు, ఎంపీడీవో వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



పెదనందిపాడు: ప్రసంగిస్తున్న ఈవోపీఆర్డీ వరూధుని



వట్టిచెరుకూరులో..

యంత్రంలో పడి ఉద్యోగి మృతి

తాడేపల్లి, న్యూస్‌టుడే : మంగళగిరి మండలం పెదవడ్లపూడిలో పుడ్ నాణ్యతను పరిశీలించే ఉద్యోగి సుప్రియ(20) యంత్రంలో పడి గురువారం మృతి చెందినట్లు గ్రామీణ పోలీసులు తెలిపారు. గ్రామంలో ఓ ప్రైవేటు సంస్థ ఫుడ్ తయారు చేసే సంస్థను ఏర్పాటు చేశారు. అందులో కృష్ణాజిల్లా నందివాడ మండలం పుట్టగుంట గ్రామానికి చెందిన సుప్రియ నాణ్యతను పరిశీలించే ఉద్యోగం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రోస్టర్ మిషన్ ఆగిపోగా ఆమె అందులో చేయి పెట్టి పరిశీలిస్తుండగా ఒక్కసారిగా యంత్రంలోకి లాగివేయడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. తండ్రి రమేష్‌బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు చెప్పారు.

రైలు నుంచి జారిపడి దుర్మరణం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి-చుండూరు రైల్వేస్టేషన్ల నడుమ రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని సుమారు 40 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి మృతి చెందినట్లు తెనాలి రైల్వే పోలీసులు గురువారం తెలిపారు. మృతుడు నలుపు చొక్కా, బ్లూ రంగు షార్ట్ ధరించి ఉన్నాడని, మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

యువతి అదృశ్యంపై కేసు

పెదనందిపాడు, న్యూస్‌టుడే : సెలవులకు ఇంటికి వచ్చిన యువతి ఆచూకీ తెలియని ఘటన ఇది. స్థానిక పోలీసుల కథనం ప్రకారం... మండలంలోని కొప్పర్రుకు చెందిన ఓ యువతి(19) గుంటూరులోని ఒక కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతుంది. దసరా సెలవులకు ఆమె ఇంటికి వచ్చింది. ఈ నెల 9వ తేదీ అర్ధ రాత్రి తర్వాత చెప్పకుండా ఎక్కడికో వెళ్లిపోయింది. బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ తెలియలేదు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు హెచ్‌సీ రాము కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పల్లె పండగను విజయవంతం చేయండి

ప్రత్తిపాడు: మండలంలో ఈ నెల 14 నుంచి 20 వరకు నిర్వహించనున్న 'పల్లె పండగ-పంచాయతీ వారోత్సవాలు' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో కె.శివ పార్వతి చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఎంపీడీవో మాట్లాడారు.

సైబర్ నేరాలపై అవగాహన దినోత్సవాలు

దుగ్గిరాల, న్యూస్‌టుడే : ఈ నెల 14 నుంచి 18 వరకూ సైబర్ అవగాహనా దినోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఎస్సై వెంకట రవి గురువారం తెలిపారు. 14న ఠాణా స్థాయిలో ప్రదర్శనలు, మానవహారాలు, 15న సబ్ డివిజన్ స్థాయిలో వక్తృత్వ పోటీలు, 16న విద్యాసంస్థల్లో అవగాహన సదస్సులు, 17న డివిజన్ స్థాయిలో సైబర్ నేరాలపై షార్ట్ ఫిలిం సమర్పణ, 18న జిల్లా స్థాయిలో ముగింపు ఉంటాయన్నారు.

గొల్లపాలెంలో ఉద్రిక్తత పరిస్థితులు

ఫిరంగిపురం గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని గొల్లపాలెంలో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. రెండు వర్గాల మధ్య ఏర్పడిన వివాదం గ్రామంలో అలజడి రేపింది. పోలీసుల వివరాల మేరకు.. గొల్లపాలేనికి చెందిన కార్యం శెట్టి కిశోర్‌కుమార్ పండ్ల వ్యాపారం చేస్తుంటారు. ఈ నెల 6న అదే గ్రామానికి చెందిన కొందరూ తనపై చెయ్యి చేసుకున్నారని ఫిర్యాదు చేయగా మరుసటి రోజు కేసు నమోదైందని చెప్పారు. ఈ క్రమంలో రెండు వర్గాల మధ్య వివాదం తలెత్తి బుధవారం రాత్రి స్వల్ప ఘర్షణ జరిగిందన్నారు. గురువారం మధ్యాహ్నం మరల గొడవ పడ్డారని, దీంతో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు వెళ్లి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు.

తెనాలి

• తెనాలి • పొన్నూరు

సైబర్ నేరాలపై 1930కు ఫిర్యాదు చేయాలి


మాట్లాడుతున్న సీఐ కోటేశ్వరరావు, పక్కన ఎస్సై కిరణ్‌బాబు

పొన్నూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరాలు జరిగినప్పుడు వెంటనే 1930కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని పొన్నూరు గ్రామీణ సీఐ వై.కోటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం రాత్రి మండల పరిధి కసుకర్రు గ్రామంలో వారిధి కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్మార్టు ఫోన్ల వాడకం పెరిగిపోయిందని, సైబర్ నేరగాళ్లు వాటిని ఆసరాగా తీసుకుని నేరాలకు పాల్పడుతున్నారని వెల్లడించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి వివరాలు కోరినా ఇవ్వవలసిన అవసరం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పొన్నూరు గ్రామీణ ఎస్సై కిరణ్‌బాబు పాల్గొన్నారు.

పాత బస్టాండ్ వద్ద ఆటోలతో వెతలు



తెనాలి-గుంటూరు బస్సులు నిలిచే పాత బస్టాండ్ వద్ద ఆటోల హడావుడి అధికంగా ఉండటంతో ఇటు ప్రయాణికులు, అటు ఆర్టీసీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్సుల రాకకు అడ్డుగా ఆటోలు నిలుచుంటున్నాయి. పోలీసులు, రవాణా శాఖ అధికారులు సమస్యను పరిష్కరించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పట్టణంలో అబ్దుల్ కలాం రోడ్డులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. అనేక సార్లు ఫిర్యాదు చేశాం. ఎటువంటి చర్యలు తీసుకోలేదు. -షేక్ సుభాని

✔ ఈ సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటా.

-శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి.

? పట్టణ పరిధి సాయినగర్‌లో మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోవడంతో దుర్వాసన వస్తుంది. -ఎ.నాగేశ్వరరావు

✔ వ్యర్థాలను తొలగింప చేస్తాం.

-శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి. -న్యూస్‌టుడే, పొన్నూరు

? పట్టణ చెంచుపేట కెవిఎస్ఎమ్ స్కూల్ రోడ్డు, మాజీ ఎమ్మెల్యే బజార్ ప్రాంతాల్లో భూగర్భంలోని పైపులు పగిలి తాగు నీరు వృథా అవుతోంది. -చలపతిరావు

✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం.

? పట్టణ యడ్లలింగయ్య కాలనీలో మురుగు కాలువల పారుదల లేనందున దోమలు చాలా అధికంగా ఉన్నాయి. చాలా మంది జ్వరాలతో ఇబ్బంది పడుతున్నారు.

-రాఘవేంద్రరావు, యడ్లలింగయ్య కాలనీ

✔ దోమల నివారణ చర్యలు తీసుకుంటాం. (పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న సమాధానాలు ఇచ్చారు)

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

స్పందనకు వందనం

పరిశుభ్రత చర్యలు : పట్టణ కొత్తపేట ఎల్ఐసీ కార్యాలయం రోడ్డులో డంపింగ్ పాయింట్ వద్ద వ్యర్థాలతో అపరిశుభ్రత, పందుల సంచారం అధికంగా ఉందని స్థానికులు 'ఈనాడు' ద్వారా ఈ నెల 9న మున్సిపల్ అధికారులకు తెలియజేశారు. స్పందించిన అధికారులు సమస్య పరిష్కరించారు.

చెత్త తొలగింపు: మేమున్నాం...మీకు తోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి ప్రజారోగ్యశాఖాధికారులు స్పందించారు. భావనగర్‌లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు.

-న్యూస్‌టుడే, తెనాలి టౌన్, పొన్నూరు

నిధులివ్వలేదు.. పట్టించుకోలేదు

గోతుల రహదారులతో ఇబ్బందులు

పొన్నూరు, న్యూస్‌టుడే

గత వైకాపా పాలనలో రహదారుల మరమ్మతులకు నిధులు కేటాయించలేదు. ఆ మార్గాల్లో రాకపోకలు నిర్వహించే వాహనదారులు అనేక ఇబ్బందులు పడ్డారు. ప్రమాదాలు జరుగుతున్న పట్టించుకోలేదని స్థానికులువాపోయారు.

☛ పట్టణ పరిధి అంబేడ్కర్‌నగర్, డీపీసీ కాలనీ, అలూరు రోడ్డు, రైలుపేట, క్యాబిన్ పేట, వైష్ణవీ నగర్, 19వ వార్డు ఎస్టీ కాలనీ, నిడుబ్రోలు ఎస్టీ కాలనీ తదితర ప్రాంతాల్లో గతంలో ప్రజల సౌకర్యార్థం లక్షలాది రూపాయలు ఖర్చుచేసి సిమెంటు రహదారులు నిర్మించారు. అవి చిన్న చిన్న మరమ్మతులకు గురైనప్పుడు పట్టించుకోలేదు. మరమ్మతులు నిర్వహించకపోడంతో కాలక్రమేణ రహదారి మధ్యలో పగుళ్లిచ్చాయి. ఆ మార్గాల్లో ప్రయాణించాలంటే వాహనదారులు అడుగడుగున ఇబ్బందులు పడుతున్నారు.


అంబేడ్కర్‌నగర్‌లో ఎత్తు పల్లంగా మారిన రహదారి

☛ రహదారి మధ్యలో ఏర్పడిన గాడిలో పడి వాహనాల టైర్లు కూడా దెబ్బతింటున్నాయి. అనేక సార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి చర్యలు తీసుకోలేదని వాహనదారులు చెబుతున్నారు. ఆ గోతుల్లో పడిన వాహనాలు అదుపుతప్పి బోల్తా పడుతున్నాయి. గత ఐదు సంవత్సరాల వైకాపా పాలనలో దెబ్బతిన్న రహదారులను బాగు చేయకుండా నేతాజీనగర్, పాత పొన్నూరు తదితర ప్రాంతాల్లో మాత్రం నాటి నేతలు సిఫార్సు చేయడంతో రహదారిపై రహదారులు వేశారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి వాటికి మరమ్మతులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.


పాత పొన్నూరులో రహదారి మధ్యలో ఇలా..

☛ దీనిపై పురపాలక సంఘం డీఈ ఏడుకొండలును న్యూస్‌టుడే వివరణ కోరగా నూతన రహదారులు కోసం ప్రతిపాదనలు తయారు చేశామని, నిధులు రాగానే ఆ సమస్యలను పరిష్కరించేలా తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పొన్నూరు పట్టణంలో
వార్డులు 31
జనాభా 61500
కుటుంబాలు 18,005
రహదారుల పొడవు 160 కిలోమీటర్లు
సిమెంటు రహదారులు 110 కిలోమీటర్లు
దెబ్బతిన్న రహదారులు 40 కిలోమీటర్లు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం


సత్యనారాయణను సత్కరిస్తున్న ఎస్టీయూ నేతలు

పెదకాకాని, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఎంఈవో జి.సత్యనారాయణ తెలిపారు. పెదకాకాని ఎంఈవోగా గురువారం బాధ్యతలు చేపట్టిన ఆయన్ని స్థానిక ఎస్టీయూ నేతలు మార్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఎస్టీయూ నేతలు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో-2 శంకర్‌రాజు, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి డీకే సుబ్బారెడ్డి, సీనియర్ నాయకులు ఎం.శంకర్రావు, ఎం. దేవపాల్, పి. శ్రీనివాసరావు.

తెనాలి కూచిపూడి కళాకారిణుల ప్రతిభ


ప్రశంసాపత్రాలతో కళాకారిణులు, గురువు వెంకటలక్ష్మి

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రుల సందర్భంగా తెనాలి శ్రీ లక్ష్మి కూచిపూడి నృత్య కళా కేంద్రం కళాకారిణులు ఈనెల 6, 8 తేదీల్లో కాశీలోని గంగా నది ఒడ్డున గల హస్సి ఘాట్ వద్ద, అయోధ్యలోని బాలరాముని మందిరంలో అద్భుతంగా నృత్య ప్రదర్శన చేశారు. కాశీ విశ్వనాథ్, అయోధ్య తీర్థ క్షేత్ర ట్రస్టుల వారు కళాకారుణులను, వీరి గురువు వెంకటలక్ష్మిని అభినందించి ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు.

16 నుంచి నూతన మద్యం విధానం అమలు


మాట్లాడుతున్న డీపీఈవో అరుణకుమారి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 16వ తేదీ నుంచి రాష్ట్రంలో నూతన మద్యం విధాన అమలు మొదలౌతుందని, 15వ తేదీ సాయంత్రంతో ఇప్పటివరకు నడిచిన ప్రభుత్వ మద్యం దుకాణాలు మూతబడతాయని జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ వి.అరుణకుమారి తెలిపారు. తెనాలి సర్కిల్ ఆబ్కారీ పోలీస్‌స్టేషన్‌కు గురువారం వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని 127 మద్యం దుకాణాలకు ఈ నెల 11వ తేదీ రాత్రి 7 గంటల వరకు దరఖాస్తులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో తీసుకుంటామన్నారు. తుది రోజు మరిన్ని దరఖాస్తులు వస్తాయని ఆశిస్తున్నామని, కొన్ని బార్లు మూతబడిన క్రమంలో తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో ఇతర చోట్ల కంటే కొంత పోటీ తక్కువగా ఉందన్నారు. ఈ నెల 14న గుంటూరులో జిల్లా కలెక్టర్, ఆబ్కారీ అధికారులు, దరఖాస్తుదారుల సమక్షంలో డ్రా తీస్తామని, ప్రక్రియ అంతా పూర్తి పారదర్శకంగా కొనసాగుతుందన్నారు. డ్రాలో దుకాణం వచ్చిన వారు తాము చెల్లించాల్సిన ఏడాది ఫీజులో ఆరో వంతు చెల్లించి 16వ తేదీ నుంచి వ్యాపారం ప్రారంభించుకోవచ్చన్నారు. దుకాణాలు ఏర్పాటు సమయంలో పక్కాగా నిబంధనలు పాటించాలని, దేవాలయం, మసీదు, చర్చి, బడులకు 100 మీటర్ల దూరం తర్వాత మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేస్తారని వివరించారు. దుకాణ సమయాలు ఉదయం 10 నుంచి రాత్రి 10 గంటల వరకు ఉంటాయని వివరించారు. సమావేశంలో సీఐ వెంకటాచలం ఉన్నారు.

అన్నివర్గాల్లోని పట్టభద్రులకు అండగా ఉంటా

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: అన్ని వర్గాల్లో ఉన్న పట్టభద్రుల సమస్యలు పరిష్కరిస్తానని, వారికి అండగా ఉంటానని కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి లగడపాటి వేణుగోపాల్ విజ్ఞప్తి చేశారు. ఆయన గురువారం తెనాలి గాంధీనగర్‌లోని సాహితీ సాంస్కృతిక వేదిక కార్యాలయంలో మాట్లాడారు. ఈ సందర్భంగా తను రూపొందించిన మేనిఫెస్టో విడుదల చేశారు. కార్యక్రమంలో నన్నపనేని సునీల్‌కుమార్, బీసీ సంఘం నాయకులు బి.శ్రీనివాసరావు, నియోజకవర్గ అధ్యాపక సంఘం నాయకుడు కె.శ్రీనివాసరావు, అధ్యాపకుడు జయకృష్ణ తెలిపారు.

ఉరుసు మహోత్సవాలకు ఆహ్వానం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మత సామరస్యానికి ప్రతీక కడప అమీన్ పీర్ దర్గా అని, నవంబరులో జరుగనున్న పెద్ద ఉరుసుకు భక్తులందరూ హాజరుకావాలని దర్గా పీఠాధిపతి హాజరత్ ఖ్వాజా సయ్యద్‌షా ఆరిఫుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ చిష్టి ఉల్ ఖాదరి పిలుపు ఇచ్చినట్లు తెనాలి భక్త బృందం తెలిపింది. ఈ మేరకు గురువారం స్థానిక కల్యాణ మండపంలో భక్తుల సమావేశం నిర్వహించినట్లు అబ్దుల్ రెహమాన్, మస్తాన్‌వలి, హాషిమ్‌అలి, కరిముల్లా, రోషన్ జమీర్ తదితరులు పేర్కొన్నారు.

చివరకు ముసుగు వేశారు

ఈనాడు కథనానికి స్పందన

పొన్నూరు: మండల పరిధి మాచవరం పంచాయితీలోని నూతనంగా నిర్మించిన సచివాలయంపై మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, నవరత్నాలు కూడిన చిత్రం ఉండటంతో 'వీరికి ప్రభుత్వం మారలేదేమో' శీర్షకతో గురువారం ఈనాడులో చిత్ర కథనం ప్రచురితమైంది. మండల అధికారులు స్పందించారు. పంచాయితీ అధికారులకు చర్యలు తీసుకోవాలని చెప్పడంతో నవరత్నాల బోర్డుకు ముసుగు వేశారు.

రైలు నుంచి జారిపడి మృతి

తెనాలి టౌన్: తెనాలి-చుండూరు రైల్వేస్టేషన్ల నడుమ రైలు నుంచి జారిపడి గుర్తు తెలియని సుమారు 40 సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తి మృతి చెందినట్లు తెనాలి రైల్వే పోలీసులు గురువారం తెలిపారు. మృతుడు నలుపు చొక్కా, బ్లూ రంగు షార్ట్ ధరించి ఉన్నాడని, మృతదేహాన్ని వైద్యశాలకు తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

దేశం గర్వించతగ్గ వ్యక్తి రతన్ టాటా


రతన్‌టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డైరెక్టర్ బన్‌బాబు, స్కాట్స్ గైడ్ విద్యార్థులు


చేబ్రోలు, న్యూస్‌టుడే: దేశం గర్వించతగ్గ వ్యక్తి రతన్ టాటా నని, ఆయన మృతి దేశానికే తీరని లోటని ప్రెసిడెన్సీ ప్రైవేటు ఉన్నత పాఠశాల డైరెక్టర్ వాసిరెడ్డి బన్‌బాబు అన్నారు. పాఠశాలలో గురువారం ఆయన చిత్రపటాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బన్‌బాబు మాట్లాడుతూ కొవిడ్ సమయంలో రూ.500 కోట్ల విరాళంగా ఇచ్చిన వ్యాపారవేత్త అని గుర్తు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఆశాలత, బారత స్కాట్స్ గైడ్ విద్యార్థులు పాల్గొన్నారు.

పోలేరమ్మకు వెండి కిరీటం బహూకరణ




మండలంలోని కొండపాటూరు పోలేరమ్మ తల్లి ఆలయంలో దాతలు వెండి కిరీటం గురువారం అందజేశారు. బాపట్ల జిల్లా వేటపాలెం మండలం పందిళ్లపల్లికి చెందిన దాత నున్న రాంబాబు 421 గ్రాముల కిరీటాన్ని ఈవో సురేష్‌బాబుకు అందజేశారు. - న్యూస్‌టుడే, కాకుమాను

వందే జనని.. శక్తి స్వరూపిణి


గంగానమ్మపేట దుర్గాదేవి


దేవీచౌక్‌లో మహాకాళి


నందివెలుగులో దుర్గాదేవిగా


పెదకాకానిలో దుర్గాదేవిగా..


సంగంజాగర్లమూడిలో..


పొన్నూరు: వాసవీ దేవస్థానంలో..


నిడుబ్రోలు శివాలయంలో దుర్గాదేవి అలంకరణ


బోసురోడ్డు వాసవీ ఆలయంలో దుర్గాదేవి

దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాలు ఎనిమిదో రోజు గురువారం వైభవంగా నిర్వహించారు. తెనాలి, పొన్నూరు నియోజకవర్గాల్లో కోవెలలు భక్తులతో కిటకిటలాడాయి. మహాకాళీ, దుర్గాదేవి, చండికాదేవి తదితర అలంకారాల్లో అమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహిళాలు కుంకుమ పూజలు నిర్వహించారు. లలితసహస్రనామాన్ని పారాయణ చేశారు. దేవాలయాలు రంగురంగుల విద్యుత్తు దీపాలతో ప్రత్యేకంగా అలంకరించారు.

-న్యూస్‌టుడే, బృందం


పొన్నూరు: దీపారాధనలో మహిళలు


చేబ్రోలు: దుర్గామాత అలంకారంలో పార్వతీ దేవి


వల్లభాపురంలో వాసవీమాతగా..


బాలాజీరావుపేటలో కుంకుమ పూజలు


శలపాడులో గ్రామోత్సవం

ఏడాదిగా ఇన్‌ఛార్జుల ఏలుబడి



మూసి వేసిఉన్న ఉద్యాన వనరుల అభివృద్ధి కేంద్ర కార్యాలయం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: జిల్లాలో తెనాలి డివిజన్ ఉద్యాన వనరుల అభివృద్ధి కేంద్రం కీలకమైన వాటిల్లో ఒకటి. ఈ కేంద్ర పరిధిలో తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మండలాలు ఉన్నాయి. ఈ మూడింటి పరిధిలో 3 వేలకు పైగా ఎకరాల్లో 4,500 మంది రైతులు అరటి, నిమ్మ, పసుపు, కూరగాయలు వంటివి పండిస్తున్నారు. వీటి అన్నింటి పర్యవేక్షణ ఈ కార్యాలయం నుంచే జరగాల్సి ఉంది. అవగాహన, శిక్షణ కార్యక్రమాలు, రైతు బజార్ కార్డుల జారీ, పంటల విస్తరణ వంటి అంశాలన్నీ ఇక్కడి అధికారే చూసుకోవాలి. సుమారు ఏడాది కిందట తెనాలి ఉద్యాన అధికారి ఉద్యోగోన్నతిపై మరో ప్రాంతానికి బదిలీ అయిన తరవాత ఈ రోజు వరకు పూర్తి స్థాయి అధికారి నియామకం జరుగలేదు. పొన్నూరు ఉద్యాన అధికారే ఇక్కడ కూడా ఇన్‌ఛార్జిగా ఉన్నారు. ఆ కార్యాలయం పరిధిలో కూడా విస్తారమైన సాగు ప్రాంతం ఉండటం వల్ల అక్కడి వారికి వాటి పర్యవేక్షణ సరిపోతుంది. దీంతో తెనాలి మార్కెట్ యార్డులోని తెనాలి డివిజన్ కార్యాలయం అత్యధిక రోజుల్లో మూసివేసే ఉంటుంది. స్థానిక సిబ్బందితో పనులు ముగించే ప్రయత్నాలు చేసినా పూర్తి స్థాయిలో సాగటం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు తెనాలి డివిజన్ ప్రాధాన్యత, రైతుల అవసరాలు గుర్తించి తెనాలికి పూర్తి స్థాయి అధికారిని నియమించాల్సిన అవసరం ఉంది.

తక్కువ ధరకే పామ్ ఆయిల్ విక్రయాలు

పొన్నూరు, న్యూస్‌టుడే: జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు పొన్నూరు పురపాలక సంఘ పరిధిలోని సత్యనారాయణ, వినాయక, విఘ్నేశ్వర, వెంకట గాయత్రి, వెంకటేశ్వర, వెంకట సత్య సాయి ట్రేడర్స్ నుందు పామ్ ఆయిల్ 1 లీటరు రూ.119, సన్ ఫ్లవర్ ఆయిల్ 1 లీటరు రూ.130 విక్రయాలు నిర్వహిస్తున్నామని తహశీల్దారు ప్రశాంతి గురువారం పేర్కొన్నారు. వినియోగదారులు ట్రేడర్స్ వెళ్లి శుక్రవారం నుంచి వాటిని కొనుగోలు చేయవచ్చని ఆమె తెలిపారు.

ఆకట్టుకున్న నాటకాల ప్రదర్శన


ప్రదర్శకులకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేస్తున్న బుర్రా సాయిమాధవ్, గోపరాజు విజయ్

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: కళలకాణాచి తెనాలి, వేదగంగోత్రి ఫౌండేషన్ విజయవాడ సంయుక్త ఆధ్వర్యంలో తెనాలిలో నాలుగో జాతీయ స్థాయి పద్య, సాంఘిక నాటకాల, నాటికల పోటీలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో హైదరాబాదు కళాంజలి, విజయవాడ యంగ్ ఆర్ట్ థియేటర్ ఆర్గనైజేషన్ నాటక సమాజాల వారు యుద్ధం, 27వ మైలు రాయి పద్య, సాంఘిక నాటకాలను వేర్వేరుగా అద్భుతంగా ప్రదర్శించారు. హైదరాబాద్ మిత్ర క్రియేషన్స్, చిలకలూరిపేట మద్దుకూరి ఆర్ట్ క్రియేషన్స్ సాంఘిక నాటక సమాజాల నటీనటులు వేర్వేరుగా ప్రదర్శించిన ఇది రహదారి కాదు, మా ఇంట్లో మహాభారతం సాంఘిక నాటికలు ఆకట్టుకున్నాయి. సినీ మాటల రచయిత బుర్రాసాయి మాధవ్ నటీనటులకు నగదు పురస్కారం, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో కళల కాణాచి ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్, కోశాధికారి దేవరపల్లి భవాని, పట్టణ రంగస్థల కళాకారుల సంఘం అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.


నాటికలో ఓ సన్నివేశం

కొల్లిపర, న్యూస్‌టుడే: సమాజంలో నిరక్షరాస్యతను వేలెత్తి చూపుతూ.. యువతను అభ్యుదయ బాటలో నడిపించిన 'రేపేంది' నాటిక ఆహుతులను అలరించింది. దసరా నవరాత్రులను పురస్కరించుకుని అత్తోటలో నిర్వహించిన ఈ నాటిక ప్రదర్శన ప్రేక్షకులను ఆకట్టుకుంది. దివాకరుబాబు రచించిగా దేవరశెట్టి కృష్ణారావు దర్శకత్వంలో ఇప్పటివరకు ఈ నాటికను 101 సార్లు వివిద చోట్ల ప్రదర్శించామని బొల్లిముంతకృష్ణ తెలిపారు. నాటికలో ఎమ్మెల్యేగా బెల్లంకొండ వెంకట్ నటించగా పలువురు కళాకారులు పాల్గొన్నారు.

వరద పోయింది.. ముప్పు మిగిలింది


నంబూరులోకి వెళ్లే రోడ్డులో గోతుల వద్ద పెట్టిన కర్రలు, చెట్ల కొమ్మలు


డంపింగ్ యార్డు వద్ద ఇలా..

పెదకాకాని, న్యూస్‌టుడే: నంబూరులోకి వెళ్లే ప్రధాన ఆర్అండ్‌బీ రోడ్డు ప్రమాదకరంగా మారింది. ఇటీవల వచ్చిన వరదల కారణంగా డంపింగ్ యార్డు వద్ద ఉన్న రోడ్డు కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. డంపింగ్ యార్డు వైపు నుంచి అవతలి వైపునకు మురుగు వెళ్లేందుకు రోడ్డు కింద పెద్ద తూములు ఏర్పాటు చేశారు. భారీగా వరద రావడంతో తూముల వద్ద మట్టి కొట్టుకొని పోయి రోడ్డుపై రెండు చోట్ల లోతైన గుంతలు పడ్డాయి. అటుగా రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతున్నారు. ప్రమాదాలు జరగకుండా కొందరు ఈ గోతుల్లో కర్ర, చెట్ల కొమ్మలు హెచ్చరిక బోర్డుల్లా ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

పోరాట యోధుడు బాలగోపాల్


బాలగోపాల్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజా సంఘ నాయకులు

పొన్నూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిన పోరాట యోధుడు బాలగోపాల్ అని మానవ హక్కుల వేదిక కన్వీనర్ జీఎస్.రాయల్ పేర్కొన్నారు. పొన్నూరులోని ప్రజా సంఘాల కార్యాలయంలో గురువారం మానవ హక్కుల వేదిక వ్యవస్థాపకులు కె.బాలగోపాల్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ప్రజా సంఘ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలగోపాల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. పేద ప్రజలు కోసం ఆయన చేసిన ఉద్యమాలను స్ఫూరిగా తీసుకుని ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు.

ఒత్తిడి దూరంతోనే ఆరోగ్యం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిడిని దూరం చేస్తేనే శారీరక ఆరోగ్యం బాగుంటుందని, మన దేశ జనాభాలో 15 శాతం మంది మానసిక అనారోగ్యంతో బాధపడుతున్నారని కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సుబ్బారావు పేర్కొన్నారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు.

గుంటూరు తూర్పు

15న ధర్నా జయప్రదం చేయండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 15న పీడీ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఏపీ అంగన్‌వాడీ కార్మికులు, సహాయకుల సంఘం (సీఐటీయూ) జిల్లా అధ్యక్షులు ఏవీఎస్ కుమారి పిలుపునిచ్చారు. గురువారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి నేతాజీ, నాయకులు ప్రేమలత, హేమలత, రత్నకుమారి, ఆదిలక్ష్మి, మాధవి, స్వర్ణలత పాల్గొన్నారు.

హెచ్చరికలు బేఖాతరు

అపరిశుభ్ర ఖాళీ స్థలాలతో అవస్థలు

పట్టించుకోని ప్రజారోగ్య విభాగం అధికారులు

నగరపాలకసంస్థ, పట్టాభిపురం, న్యూస్‌టుడే

ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలతో ప్రజలు పడుతున్న తిప్పలు అన్నీఇన్నీ కావు. వర్షాకాలం వచ్చిందంటే అపరిశుభ్ర ఖాళీ స్థలాల వల్ల మరిన్ని సమస్యలు వస్తున్నాయి. ఆయా పరిసరాల్లో స్వచ్ఛత దిగజారడంతో పరిసర ప్రాంతాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్య విభాగం అధికారులు ఈ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు మొక్కుబడిగానే ఉంటున్నాయి. నోటీసులు, అపరాధ రుసుముకు సంబంధించిన నోటీసు బోర్డులు ఆయా స్థలాల్లో పెట్టి మిన్నకుండిపోతున్నారు. గుర్తించిన యజమానులను స్థలాలు శుభ్రం చేయించుకోవాలని నోటీసులు పంపుతున్నారు. యజమానులు తెలియని చోట్ల మాత్రం వదిలేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారుల హెచ్చరికల్ని


57	నగరంలో డివిజన్లు
22	శానిటరీ డివిజన్లు
7500	అపరిశుభ్ర ఖాళీ స్థలాలు
1400	యజమానులను గుర్తించింది


సుద్దపల్లిడొంక విజయశాంతినగర్‌లో ఇళ్ల మధ్యలో నిలిచిన నీరు

ఖాళీ స్థలాల యజమానులు ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. దీంతో ఏళ్ల తరబడి ఆ ప్రదేశాల్లో చెత్త, చెదారాలు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. లోతట్టుగా ఉంటే మురుగునీరు గోతుల్లోకి చేరి నిలిచిపోవడంతో పాములు, విషపురుగులు, దోమల వ్యాప్తి అధికంగా ఉండి పరిసర నివాసాల్లోకి చేరుతున్నాయి.

నిబంధనలు అమలు చేయకపోతే ఎలా..

నగరపాలక సంస్థ కమిషనర్లు ఒకరి వెంట ఒకరు బదిలీపై వెళ్లిపోతున్నా అపరిశుభ్ర ఖాళీ స్థలాలకు సంబంధించి శాశ్వత పరిష్కారం మాత్రం ఏ ఒక్కరూ చూపడం లేదు. హెచ్చరిక బోర్డులు పెట్టడంతో సరిపెడుతున్నారే తప్ప అపరాధ రుసుం విధించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అపరిశుభ్రంగా ఉన్న స్థలాలు రిజిస్ట్రేషన్ కాకుండా జాబితా తయారు చేసి రిజిస్ట్రేషన్ శాఖకు పంపుతామని గతంలో హెచ్చరికలు చేసినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. సంబంధిత స్థలాలను జీఎంసీనే బాగు చేయించి పారిశుద్ధ్య వాహనాలు, సామగ్రి పెట్టుకొనేందుకు వినియోగించుకోవాలని హెచ్చరికలు చేశారే గానీ అవేమీ అమలుకు నోచుకోలేదు. దీంతో వాటి యజమానులు కూడా విషయాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. ప్రజారోగ్య విభాగం నిర్దేశించిన నిబంధనలు పక్కాగా అమలు చేసేలా చూడడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.


ఉద్యోగనగర్‌లో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు

సమస్య పరిష్కారానికి చేయాలిలా...

- వార్డు సచివాలయ పర్యావరణ, పారిశుద్ధ్య కార్యదర్శులతో అపరిశుభ్ర ఖాళీ స్థలాల జాబితాలు తయారు చేయించాలి.
- అధికారులు కేవలం హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా అపరాధ రుసుం విధించాలి.
- అపరాధ రుసుం చెల్లించకపోతే రిజిస్ట్రేషన్లు కాకుండా అడ్డుకోవాల్సి ఉంది.
- స్థలాలను జీఎంసీనే శుభ్రం చేయించి దానికైన ఖర్చును యజమానుల నుంచే వసూలు చేయాలి.
- ప్రజారోగ్య విభాగం నుంచి కఠిన చర్యలు తీసుకునేలా ప్రజాప్రతినిధులు, కమిషనర్ చొరవ చూపితేనే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది.

మద్యం దుకాణాలకు 3,249 దరఖాస్తులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లాలోని 127 మద్య దుకాణాలకు ఇప్పటివరకు 3,249 దరఖాస్తులు నమోదయ్యాయి. గురువారం జిల్లాలో 240 మంది దరఖాస్తు చేసుకున్నారు. జిల్లాలో తెలంగాణ వ్యాపారులు దరఖాస్తు దాఖలుకు ఉత్సాహం చూపుతున్నారు. ఓ స్టేషన్ పరిధిలోని 10 మంది తెలంగాణ వారు దరఖాస్తు చేయడం గమనార్హం. వారితోపాటు పలు దేశాల్లో ఉన్న ఎన్ఆర్ఐలు మద్యం దుకాణాలకు దరఖాస్తు చేయటానికి ఆసక్తి చూపుతున్నట్లు సమాచారం. ఈ నెల 11వ తేదీ రాత్రి 7 గంటల వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ఎక్సైజ్ స్టేషన్ స్థాయి నుంచి ఉన్నతాధికారుల వరకు ఆఖరిరోజు సాధ్యమైనంతవరకు అధిక సంఖ్యలో దరఖాస్తులు దాఖలయ్యేలా చూడటానికి అన్నిరకాల వ్యూహాలను అమలు చేస్తున్నారు.

లీజు ఒప్పందాన్ని మా ముందు ఉంచండి

గుంటూరు నగరపాలక సంస్థ అధికారులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: కొరిటెపాడు కూరగాయల మార్కెట్‌లో దుకాణాల కేటాయింపు విషయమై వ్యాపారులతో చేసుకున్న లీజు ఒప్పందాన్ని తమ ముందు ఉంచాలని గుంటూరు నగరపాలక సంస్థ అధికారులను హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి గురువారం ఈమేరకు ఉత్తర్వులిచ్చారు. కొరిటెపాడు కూరగాయల మార్కెట్‌లో దుకాణాలను ఖాళీ చేయించేందుకు గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవడాన్ని సవాలు చేస్తూ 'చిరువ్యాపారుల, చేతివృత్తుల సంక్షేమ సంఘం' అధ్యక్షుడు బీఎస్ఆర్ కృష్ణారెడ్డి, వ్యాపారులు కొందరు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. లీజు ఒప్పందం 25 ఏళ్లని, దాని ప్రకారం తాము 2030 సంవత్సరం వరకు కొనసాగవచ్చన్నారు. గురువారం ఈ వ్యాజ్యంపై జరిగిన విచారణలో ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఎస్‌జీపీ) అప్పసాని వినీత్ వాదనలు వినిపించారు. ఈ ఏడాది ఫిబ్రవరితో లీజు గడువు ముగిసిందన్నారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఆ వివరాలను కోర్టు ముందు ఉంచాలని పేర్కొంటూ విచారణను వాయిదా వేశారు.

మానసిక ఆరోగ్యం అందరికీ అవసరం

గుంటూరు నగరం: ఆరోగ్యం అంటే కేవలం జబ్బులు లేకపోవటం కాదని సామాజికంగా, మానసికంగా బాగున్నాననే భావన కలిగి ఉండటమే సంపూర్ణ ఆరోగ్యమని ప్రముఖ సైకాలజిస్ట్ డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు అన్నారు. వరల్డ్ మెంటల్ హెల్త్ డే సందర్భంగా మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కార్మెల్ సేవా సదన్‌లో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మానవత ఛైర్మన్ పావులూరి రమేష్ మాట్లాడుతూ.. మానసిక రుగ్మతలతో బాధపడేవారికి అండగా నిలిచి వారి మెరుగైన జీవనానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. దివంగత మల్లవరపు పాపయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు కార్మెల్ సేవా సదన్‌కు నిత్యావసర సరకులు అందజేశారు. మానవత కార్యదర్శి సతీష్, డైరెక్టర్ సాంబశివరావు, సభ్యులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డాక్టర్ ప్రత్యూష సుబ్బారావు

పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి

నగరపాలకసంస్థ(గుంటూరు), న్యూస్‌టుడే: 2025 ఫిబ్రవరి, మార్చిలో జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేసేందుకు పట్టభద్రులంతా తమ ఓటు హక్కు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం బ్రాడీపేట యూటీఎఫ్ హాల్‌లో ఓటు నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. 2007 నుంచి పీడీఎఫ్ ఎమ్మెల్సీలుగా పోరాడి గెలిచిన ఎమ్మెల్సీలందరూ ఉపాధ్యాయ, కార్మిక హక్కుల కోసం, ప్రజాతంత్ర హక్కులను కాపాడేందుకు అత్యంత నిజాయతీగా పనిచేశారని తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రచురణ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, ఎం.కళాధర్ తదితరులు పాల్గొన్నారు.


ఓటు నమోదు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు, కేఎస్ఎస్ ప్రసాద్

అధిక సాంద్రతతో ఉత్పత్తి అధికం

జిల్లాపరిషత్తు(గుంటూరు): పొలంలో అధిక సాంద్రతతో పత్తి మొక్కలను విత్తడం ద్వారా ఉత్పత్తి అధికంగా వస్తుందని భారత పత్తి పరిశోధన సంస్థ (నాగపూర్) సంచాలకుడు డాక్టర్ వై.జి.ప్రసాద్ అన్నారు. గుంటూరుకు సమీపంలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. కేవీకేలో సాగు చేస్తున్న పత్తి పంటను ప్రసాద్ పరిశీలించారు. కేవీకే ముఖ్య శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ ఎం.యుగంధర్‌కుమార్, శాస్త్రవేత్త ఎం.గంగాదేవి పాల్గొన్నారు. అనంతరం తాడికొండ మండలం పొన్నెకల్లు గ్రామానికి చేరుకుని పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు.

మల్లయ్యలింగం ఆశయసాధనకు కృషి

నెహ్రూనగర్: కార్మికవర్గ నేతగా, కౌన్సిలర్‌గా, కార్మికులను పోరాట యోధులుగా తయారు చేసిన మల్లయ్యలింగం ఆశయ సాధనకు కృషి చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు రాధాకృష్ణమూర్తి, సీపీఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అన్నారు. గురువారం కాకాని రోడ్డులోని స్థూపం వద్ద మల్లయ్యలింగం వర్ధంతి సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు మరియదాసు, మాల్యాద్రి, అంజిబాబు, సురేష్‌బాబు, అరుణ్‌కుమార్, లక్ష్మి, శ్రీనివాసరావు, విజయకుమార్, పూర్ణ, సత్యనారాయణ, శివ పాల్గొన్నారు.


మల్లయ్యలింగం చిత్రపటానికి పూలమాల వేస్తున్న జంగాల అజయ్‌కుమార్ తదితరులు

ఘన వ్యర్థాల నిర్వహణకు అధిక ప్రాధాన్యం

నగరపాలకసంస్థ(గుంటూరు), : స్వచ్ఛ భారత్‌లో మెరుగైన ర్యాంకు సాధించేందుకు వ్యర్థాల నిర్వహణ పక్కాగా చేపట్టాల్సి ఉంటుందని.. ఘన వ్యర్థాల యాజమాన్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం కమిషనర్ స్టడీటూర్‌లో భాగంగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో పర్యటించారు.

మురుగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

నగరపాలకసంస్థ (గుంటూరు): స్థానిక వెంకట్రావుపేటలో ఎగువ ప్రాంతాల నుంచి వచ్చే మురుగునీరు సరైన డ్రైనేజీ సదుపాయం లేక నిలిచిపోతోందని, వెంటనే సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆదేశించారు. గురువారం ఆయన నెహ్రూనగర్, బుచ్చయ్యతోట, సీతానగరం, ఆర్టీసీ కాలనీ, వెంకట్రావుపేట, జియావుద్దీన్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. వెంకట్రావుపేటలో ఐదు అడుగులమేర మురుగునీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందడంతో ఎమ్మెల్యే వెంటనే స్పందించారు. మురుగునీరు సక్రమంగా పారుదల అయ్యేలా నందివెలుగురోడ్డు వైపు నుంచి బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంజినీరింగ్ అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నసీర్

రతన్‌టాటా మరణం తీరనిలోటు..

నగరపాలకసంస్థ: పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా మరణం దేశానికే తీరనిలోటని ఎమ్మెల్యే నసీర్ ఓ ప్రకటనలో సంతాపం ప్రకటించారు.



ఈపీఎస్ పింఛనర్ల ధర్నా

గుంటూరు నేరవార్తలు: ఈపీఎస్ పింఛనర్ల డిమాండ్ల సాధనకోసం గురువారం గుంటూరులోని ప్రాంతీయ కార్యాలయం వద్ద ఏపీ రాష్ట్ర పింఛనర్ల అసోసియేషన్ నాయకులు ధర్నా నిర్వహించారు. ధర్నాకు రాష్ట్ర నాయకులు గంగాధర్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ జిల్లా కార్యదర్శి కేబీ ప్రసాద్ మాట్లాడుతూ.. 30 ఏళ్ల కిందట ప్రవేశపెట్టి ఇప్పటికీ నెలకు రూ.1000 పింఛను మాత్రమే ఇస్తే పింఛనుదారులు ఎలా బతకాలని ప్రశ్నించారు. అనంతరం ఈపీఎస్ అధికారికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో నాయకులు రాజారావు, కోటేశ్వరరావు, రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి సత్కారం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: బ్యాంకు దొంగతనం కేసును ఛేదించిన జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఇటీవల డీజీపీ ద్వారకాతిరుమలరావు చేతుల మీదుగ డీజీపీ ఏబీసీ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గురువారం ఎస్పీని తన కార్యాలయంలో దళిత, ప్రజాసంఘాల నాయకులు సత్కరించారు. నాయకులు రాజా సుందరంబాబు, నీలాంబరం, గోవిందు, జ్యోతిబాబు ఉన్నారు.


పొన్నూరు రోడ్డులోని కనకదుర్గా ఆలయంలో...


కొత్తపేట శివాలయంలో..


ఉమామహేశ్వరస్వామి ఆలయంలో..


నెహ్రూనగర్‌లో..


కాకానిరోడ్డులో..


బావనారుషి ఆలయంలో..


మోతీలాల్‌నగర్..


బుచ్చయ్యతోటలో..

శరణు శరణు దుర్గమ్మ

నగరంలోని పలు ఆలయాల్లో దేవీశరన్నవరాత్రి మహోత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా అమ్మవారికి దుర్గాదేవి ఇతర రూపాల్లో అలంకరణ చేశారు. భక్తులు పాల్గొని అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు.

- న్యూస్‌టుడే, నెహ్రూనగర్, పట్నంబజారు


మెడికల్ కాంప్లెక్స్ వద్ద..


జగన్నాథస్వామి ఆలయంలో..


లాలాపేటలో..

ఆటో డ్రైవర్లకు బియ్యం పంపిణీ

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: గుంటూరు ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) జీజీహెచ్ ఆటోస్టాండ్ కమిటీ ఆధ్వర్యంలో దసరా సందర్భంగా గురువారం నగర ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు చేతుల మీదుగా 90 మంది ఆటోడ్రైవర్లకు ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో సభ్యులు శివ, ఈసూబు పాల్గొన్నారు

ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌తో పర్యవేక్షణ

గుంటూరు వైద్యం: టీకాలను నిర్దిష్ట శీతలీకరణలో ఉంచేందుకు ఎలక్ట్రానిక్ వ్యాక్సిన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్(ఈ-విన్) ఎంతో ఉపయోగపడుతుందని ఇన్‌ఛార్జి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి లక్ష్మానాయక్ తెలిపారు. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సహకారంతో డీఎంహెచ్‌వో కార్యాలయంలోని ప్రాంతీయ వ్యాక్సిన్ల నిల్వ కేంద్రంలోని ఐస్ లైన్డ్ రిఫ్రిజరేటర్(ఐఎల్ఆర్)లు, వాక్ ఇన్ కూలర్లకు బిగించిన ఈ- విన్ పరికరాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం లక్ష్మానాయక్ మాట్లాడుతూ నిల్వ ఉంచిన టీకాల ఉష్ణోగ్రతలను ఇకపై ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ద్వారా ఎల్లవేళలా తెలుసుకోవచ్చన్నారు. ఉద్యోగుల స్మార్ట్‌ఫోన్ల ద్వారా సంబంధిత సమాచారం తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు సత్వర చర్యలు తీసుకోవచ్చన్నారు. ప్రస్తుతం సాధారణ విధానంలో గుర్తిస్తున్నామన్నారు.

21న సమకాలీన రాజకీయ పరిణామాలపై సభ

నెహ్రూనగర్, : ఈ నెల 21న సమకాలీన రాజకీయ పరిణామాలపై జరిగే సభను జయప్రదం చేయాలని ఎమ్మెల్సీ లక్ష్మణరావు కోరారు. గురువారం బ్రాడీపేటలోని కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. 21న వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సభకు సీపీఎం పోలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు తదితరులు హాజరవుతారని తెలిపారు. ఈ సందర్భంగా సభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు నేతాజీ, నళినీకాంత్, శ్రీనివాసరావు, అజయ్‌కుమార్, కృష్ణకాంత్, సాంబశివరావు పాల్గొన్నారు.

మస్తాన్‌రావు ఆదర్శనీయులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: దళిత మహాసభ రాష్ట్ర మాజీ అధ్యక్షులు దేవరపల్లి మస్తాన్‌రావు ఆదర్శనీయులని రజక జనసేవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జూపూడి శ్రీనివాసరావు అన్నారు. గురువారం యానాదికాలనీలోని కార్యాలయంలో మస్తాన్‌రావు సంస్మరణ సభ నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సంఘాల నాయకులు భగత్‌సింగ్, ఉమామహేశ్వరరావు, ఖాజావలి, ముత్తయ్య, దుర్గారావు, సాంబయ్య, రాంబాబు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఏటీ అగ్రహారానికి చెందిన సంపత్‌కుమార్ (35) ఓ మెడికల్ షాపులో పనిచేస్తుంటారు. కుటుంబ అవసరాల కోసం చేసిన రూ.5 లక్షల అప్పు తీర్చలేక ఒత్తిడికి గురై గత నెల 24న ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించాడు. జీజీహెచ్‌లో చికిత్సపొందుతూ అతను గురువారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వీరానాయక్ తెలిపారు.

గుంటూరు పశ్చిమ

గొప్ప మానవతావాది రతన్ టాటా

పట్టాభిపురం, న్యూస్‌టుడే: రతన్ టాటా గొప్ప మానవతావాది. ఆయన ఆకస్మిక మృతి దేశానికి పూడ్చలేనిదని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. క్యాంపు కార్యాలయంలో రతన్ టాటా చిత్రపటానికి గురువారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ రతన్ టాటా జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. ఉప్పు నుంచి ఉక్కు వరకు ప్రతి రంగంలో ఆయన తన ప్రత్యేకతను చూపారని, ఎన్నో పరిశ్రమల్ని స్థాపించి ఎంతో మందికి ఉపాధి కల్పించారన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు ఉప్పు నూతల సాంబ, చింతకాయల వెంకటసాయి, పర్చూరి సంజీవి, జనసేన నాయకులు ఆళ్ల హరి తదితరులు పాల్గొన్నారు.



రతన్ టాటా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే మాధవి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పారిశ్రామిక దిగ్గజం రతన్‌టాటా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు స్ఫూర్తి అని ఆడిటర్స్ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు దామచర్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. రతన్‌టాటా చిత్రపటానికి ఎన్టీఆర్ స్టేడియంలో నివాళులర్పించారు. దామచర్ల మాట్లాడుతూ రతన్ టాటా తన సంపాదనలో 60 శాతానికి పైగా దాతృత్వ కార్యక్రమాలకే వినియోగించారని కొనియాడారు. కార్యక్రమంలో కిలారి రాము, వీవీ మల్లేశ్వరరావు, రఘు, వెంకటరావు, సత్యం, మురళి తదితరులు పాల్గొన్నారు.

మనోవైకల్యానికి మెరుగైన చికిత్స

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సర్వజనాసుపత్రిలో మనోవైకల్యానికి మెరుగైన చికిత్స అందుబాటులో ఉందని ఆచార్య ఉమాజ్యోతి తెలిపారు. ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సర్వజనాసుపత్రి మానసిక వ్యాధుల విభాగంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఉమాజ్యోతి మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేన్నయినా సాధించగలరన్నారు. ప్రతి ఒక్కరికీ మానసిక ఆరోగ్యం కూడా ఎంతో ముఖ్యమన్నారు. కార్యక్రమంలో ఆ విభాగం సహాచార్యులు వెంకటకిరణ్, సహాయ ఆచార్యులు రత్నకిషి, సాయి కిరణ్, నిమీష, సాయికృష్ణ, ప్రసాద్ పాల్గొన్నారు.

హెచ్చరికలు బేఖాతరు

అపరిశుభ్ర ఖాళీ స్థలాలతో అవస్థలు

పట్టించుకోని ప్రజారోగ్య విభాగం అధికారులు

నగరపాలకసంస్థ, పట్టాభిపురం, న్యూస్‌టుడే

ఇళ్ల మధ్యలో ఉన్న ఖాళీ స్థలాలతో ప్రజలు పడుతున్న తిప్పలు అన్నీఇన్నీ కావు. వర్షాకాలం వచ్చిందంటే అపరిశుభ్ర ఖాళీ స్థలాల వల్ల మరిన్ని సమస్యలు వస్తున్నాయి. ఆయా పరిసరాల్లో స్వచ్ఛత దిగజారడంతో పరిసర ప్రాంతాల ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పారిశుద్ధ్యం, ప్రజారోగ్య విభాగం అధికారులు ఈ సమస్య పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలు మొక్కుబడిగానే ఉంటున్నాయి. నోటీసులు, అపరాధ రుసుముకు సంబంధించిన నోటీసు బోర్డులు ఆయా స్థలాల్లో పెట్టి మిన్నకుండిపోతున్నారు. గుర్తించిన యజమానులను స్థలాలు శుభ్రం చేయించుకోవాలని నోటీసులు పంపుతున్నారు. యజమానులు తెలియని చోట్ల మాత్రం వదిలేస్తున్నారు. నగరపాలక సంస్థ అధికారుల హెచ్చరికల్ని

57	నగరంలో డివిజన్‌లు
22	శానిటరీ డివిజన్‌లు
7500	అపరిశుభ్ర ఖాళీ స్థలాలు
1400	యజమానులను గుర్తించింది




సుద్దపల్లిడొంక విజయశాంతినగర్‌లో ఇళ్ల మధ్యలో నిలిచిన నీరు

ఖాళీ స్థలాల యజమానులు ఏమాత్రం ఖాతరు చేయడం లేదు. దీంతో ఏళ్ల తరబడి ఆ ప్రదేశాల్లో చెత్త, చెదారాలు, వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. లోతట్టుగా ఉంటే మురుగునీరు గోతుల్లోకి చేరి నిలిచిపోవడంతో పాములు, విషపురుగులు, దోమల వ్యాప్తి అధికంగా ఉండి పరిసర నివాసాల్లోకి చేరుతున్నాయి.

నిబంధనలు అమలు చేయకపోతే ఎలా..

నగరపాలక సంస్థ కమిషనర్లు ఒకరి వెంట ఒకరు బదిలీపై వెళ్లిపోతున్నా అపరిశుభ్ర ఖాళీ స్థలాలకు సంబంధించి శాశ్వత పరిష్కారం మాత్రం ఏ ఒక్కరూ చూపడం లేదు. హెచ్చరిక బోర్డులు పెట్టడంతో సరిపెడుతున్నారే తప్ప అపరాధ రుసుం విధించడంలో కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. అపరిశుభ్రంగా ఉన్న స్థలాలు రిజిస్ట్రేషన్ కాకుండా జాబితా తయారు చేసి రిజిస్ట్రేషన్ శాఖకు పంపుతామని గతంలో హెచ్చరికలు చేసినా ఆ దిశగా చర్యలు తీసుకోలేదు. సంబంధిత స్థలాలను జీఎంసీనే బాగు చేయించి పారిశుద్ధ్య వాహనాలు, సామగ్రి పెట్టుకునేందుకు వినియోగిస్తామని హెచ్చరికలు చేశారే గానీ అవేమీ అమలుకు నోచుకోలేదు. దీంతో వాటి యజమానులు కూడా విషయాన్ని పట్టించుకోకుండా వదిలేశారు. ప్రజారోగ్య విభాగం నిర్దేశించిన నిబంధనలు పక్కాగా అమలు చేసేలా చూడడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు.



ఉద్యోగనగర్‌లో ఖాళీ స్థలాల్లో పిచ్చిమొక్కలు

సమస్య పరిష్కారానికి చేయాలిలా...

- వార్డు సచివాలయ పర్యావరణ, మౌలిక సదుపాయాల కార్యదర్శులతో అపరిశుభ్ర ఖాళీ స్థలాల జాబితాలు తయారు చేయించాలి.
- అధికారులు కేవలం హెచ్చరికలు జారీ చేయడమే కాకుండా అపరాధ రుసుం విధించాలి.
- అపరాధ రుసుం చెల్లించకపోతే రిజిస్ట్రేషన్లు కాకుండా అడ్డుకోవాల్సి ఉంది.
- స్థలాలను జీఎంసీనే స్వాధీనం చేసుకుని శుభ్రం చేయించి దానికైన ఖర్చును యజమానుల నుంచే వసూలు చేయాలి.
- ప్రజారోగ్య విభాగం నుంచి కఠిన చర్యలు తీసుకునేలా ప్రజాప్రతినిధులు, కమిషనర్ చొరవ చూపితేనే సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుంది.

లీజు ఒప్పందాన్ని మా ముందు ఉంచండి

గుంటూరు నగరపాలక సంస్థ అధికారులకు హైకోర్టు ఆదేశం

ఈనాడు, అమరావతి: కొరిటెపాడు కూరగాయల మార్కెట్‌లో దుకాణాల కేటాయింపు విషయమై వ్యాపారులతో చేసుకున్న లీజు ఒప్పందాన్ని తమ ముందు ఉంచాలని గుంటూరు నగరపాలక సంస్థ అధికారులను హైకోర్టు ఆదేశించింది. విచారణను ఈనెల 14కు వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.కిరణ్మయి గురువారం ఈమేరకు ఉత్తర్వులిచ్చారు. కొరిటెపాడు కూరగాయల మార్కెట్‌లో దుకాణాలు ఖాళీ చేయించేందుకు గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు చర్యలు తీసుకోవడాన్ని సవాలు చేస్తూ 'చిరువ్యాపారుల, చేతివృత్తుల సంక్షేమ సంఘం' అధ్యక్షుడు బీఎస్ఆర్ కృష్ణారెడ్డి, వ్యాపారులు కొందరు హైకోర్టులో వ్యాజ్యం వేశారు. లీజు ఒప్పందం 25 ఏళ్లని, దాని ప్రకారం తాము 2030 సంవత్సరం వరకు కొనసాగవచ్చన్నారు. గురువారం ఈ వ్యాజ్యంపై జరిగిన విచారణలో ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఎస్జీపీ) అప్పారావు వినీత్ వాదనలు వినిపించారు. ఈ ఏడాది ఫిబ్రవరితో లీజు గడువు ముగిసిందన్నారు. న్యాయమూర్తి స్పందిస్తూ ఆ వివరాలను కోర్టు ముందు ఉంచాలని పేర్కొంటూ విచారణను వాయిదా వేశారు.

శ్రీసాయి మహాద్వారం ప్రారంభం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: స్థానిక రింగురోడ్డు, విద్యానగర్ కూడలిలోని సాయి సన్నిధానం రోడ్డు మొదటిలోని శ్రీసాయి మహాద్వారాన్ని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి గురువారం ప్రారంభించారు. అంతకుముందు మహాద్వార కలశ ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పారిశ్రామికవేత్త చుక్కపల్లి రమేష్, ఆలయ పాలకమండలి గౌరవాధ్యక్షుడు యడ్లపాటి అశోక్ కుమార్, అధ్యక్షుడు వడ్డమాని శివరామకృష్ణయ్య, భారతీ ధార్మిక విజ్ఞానపరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, బృందావన గార్డెన్స్ వెంకటేశ్వర స్వామి దేవాలయ పాలకమండలి అధ్యక్షుడు చిట్టిపోతు మస్తానయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలకు సత్కారాలు, అన్నసమారాధన నిర్వహించారు.



మహాద్వారాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మాధవి, పక్కన మాజీ మంత్రి ఆలపాటి తదితరులు

రైల్ మహల్‌లో సదుపాయాలు

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: రైల్ మహల్‌లో అత్యంత ఆధునిక సదుపాయాలను కల్పించినట్లు మండల రైల్వే అధికారి రామకృష్ణ తెలిపారు. ఆధునికీకరించిన రైల్ మహల్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ ఇకనుంచి ఈ రైల్ మహల్‌ను బుకింగ్ చేసుకునేందుకు అనుమతిస్తున్నట్లు తెలిపారు. రైల్వే ఉద్యోగులతో పాటు ఇతరులకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎం సైమన్, సీనియర్ డీపీవో షహబాజ్ హనూర్, సీనియర్ డీఈఈ సూర్యనారాయణ, డీఈఎన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.



రైల్ మహల్‌ను ప్రారంభిస్తున్న రామకృష్ణ, పక్కన షహబాజ్ హనూర్, సైమన్ తదితరులు

కరుణాంతరంగ.. దుర్గ

గుంటూరు సాంస్కృతికం, ఏటీ అగ్రహారం, పట్టాభిపురం, గోరంట్ల, ఎస్వీఎన్ కాలనీ, న్యూస్‌టుడే: దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో దుర్గాష్టమిని పురస్కరించుకుని గురువారం నగరంలోని అధిక శాతం దేవాలయాలు, గృహ సముదాయాల్లో అమ్మవారిని దుర్గమ్మగా రూపుదిద్ది పూజలు చేశారు. పలుచోట్ల కొలువుదీరిన అమ్మవారిని శాకంబరిగా, ఎండు ఫలాలు తదితరాలతో అలంకరించారు.



గోరంట్ల వేంకటేశ్వర స్వామి ఆలయంలో



సంపత్ నగర్ శారదా పరమేశ్వరి ఆలయంలో




విద్యానగర్ సాయినాథ సన్నిధానంలో..



అరండల్‌పేట అష్టలక్ష్మి ఆలయంలో..



కృష్ణనగర్ ఒకటో లైను వేంకటేశ్వర స్వామి ఆలయంలో..



ఎస్వీఎన్ కాలనీలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో..



విద్యానగర్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దంపతుల పూజలు



గార్డెన్స్ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో..



వికాస్‌నగర్‌లోని శిర్డీసాయి మందిరంలో దుర్గాదేవిగా..



చుట్టగుంట పోలేరమ్మ గుడిలో.



ఏటీ అగ్రహారంలో.



గాయత్రి దత్తసాయి ఆలయంలో..



పట్టాభిపురంలో..



స్తంభాలగరువులో



మల్లారెడ్డినగర్‌లో..

పరిసరాల శుభ్రతతో రోగాలు దరిచేరవు

పట్టాభిపురం: పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే రోగాలు దరిచేరవని పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి సూచించారు. 29వ డివిజన్‌లోని రామిరెడ్డినగర్, జూట్‌మిల్లు కాలనీ, భవానీ పురంలో శానిటరీ ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. 40 మంది పారిశుద్ధ్య కార్మికులు పాల్గొని కాల్వల్లో చెత్త, పూడిక తొలగించారు.

జడ్పీలో ఉద్యోగులకు సీట్ల కేటాయింపు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు కార్యాలయానికి బదిలీపై వచ్చిన ఉద్యోగులతో పాటు గతంలో ఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులకు సీట్లను కేటాయిస్తూ సీఈవో వి.జ్యోతిబసు ఉత్తర్వులు జారీ చేశారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత జడ్పీ విభాగాల పరిపాలన అధికారులు, సిబ్బందిని కేటాయించారు. ప్రణాళిక విభాగం ఏవోగా జె.శోభారాణి, ఫెయిర్ కాపీ విభాగం ఏవోగా పి.శామ్యూల్‌పాల్, సీఎస్‌డబ్ల్యూఎస్- కమాండ్ కంట్రోల్ రూం మేనేజర్‌గా టి.ఉమాదేవిగా నియమితులయ్యారు. ఛైర్‌పర్సన్ సీసీగా జేజేఎన్ మల్లికార్జునరావు, సీఈవో సీసీగా వై.నాగరాజు, డిప్యూటీ సీఈవో సీసీగా రవిచంద్రలను నియమించారు. సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఆఫీస్ సబార్డినేట్లకు ఆయా విభాగాల్లో సీట్లను కేటాయించడంతో పలువురు బాధ్యతలు స్వీకరించారు.

విభాగం	పరిపాలన అధికారి
ఎ	వి.రాజా రత్నబాబు
బి	జె.పూర్ణచంద్రారెడ్డి
సి	ఎన్.నిర్మలభారతి
డి	డి.రామకోటయ్య
ఇ	ఎస్.జోసఫ్ కెనడీ
ఎఫ్	సీహెచ్.శ్రీనివాసరావు
జిజి	బి.వి.మల్లేశ్వరరావు
హెచ్	ఎల్ఎస్‌టీ నాగరాజు

గంజాయి విక్రేత అరెస్టు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గంజాయి విక్రేతను పట్టాభిపురం పోలీసులు అరెస్టు చేశారు. 3.780 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పట్టాభిపురం సీఐ వీరేంద్రబాబు కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన తుపాకుల వెంకటేశ్వరరావు దురలవాట్లకు బానిసయ్యాడు. 15 ఏళ్ల క్రితం వెంకటేశ్వరరావు ప్రవర్తన నచ్చక భార్య వెళ్లిపోయింది. అప్పటి నుంచి దొంగతనాలు చేస్తూ రోజులు వెళ్లబుచ్చుతున్నాడు. కొత్తపేట, పాతగుంటూరు, లాలాపేట, నగరంపాలెం, నల్లపాడు ఠాణాల్లో దొంగతనం కేసులు ఉన్నాయి. జైలుకు వెళ్లి వచ్చినా ప్రవర్తనలో మార్పు రాలేదు. చివరగా నల్లపాడు పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపితే గత నెలలో బయటకు వచ్చాడు. తాడేపల్లి, అరండల్‌పేట, పట్టాభిపురం ఠాణాల పరిధిలో నాలుగు దొంగతనాలు చేశాడు. ఆ డబ్బుతో జల్సాలు చేయడం, గంజాయి కొనుగోలు చేసి ఎక్కువ ధరకు అమ్ముతున్నాడు. శ్యామలనగర్ రైల్వేగేటు సమీపంలో డీఆర్ఎం కార్యాలయం రోడ్డులో గంజాయి విక్రయించేందుకు ప్రయత్నిస్తుండగా సీఐ వీరేంద్రబాబు అక్కడకు చేరుకుని వెంకటేశ్వరరావును అరెస్టు చేశారు.

లింగవివక్ష రహిత సమాజానికి కృషి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: లింగ వివక్ష రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సి ఉందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం-2024 సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థినులను కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో గురువారం సన్మానించారు. వివిధ విభాగాల్లో ప్రావీణ్యం కనబర్చిన విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించి వారిని సత్కరించారు. అనంతరం 'బాల్య వివాహం చట్టరీత్యా నేరం- బాలల భవిష్యత్తుకు ద్రోహం' అనే గోడ ప్రతులను ఆవిష్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ పవార్ స్వప్నిల్ జగన్నాథ్, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, బాలల సంక్షేమ సమితి ఛైర్‌పర్సన్ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్‌తో పర్యవేక్షణ

గుంటూరు వైద్యం: టీకాలను నిర్దిష్ట శీతలీకరణలో ఉంచేందుకు ఎలక్ట్రానిక్ వ్యాక్సిన్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్(ఈ-విన్) ఎంతో ఉపయోగపడుతుందని ఇన్‌ఛార్జి జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి లక్ష్మానాయక్ తెలిపారు. యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ సహకారంతో డీఎంహెచ్‌వో కార్యాలయంలోని ప్రాంతీయ వ్యాక్సిన్ల నిల్వ కేంద్రంలోని ఐస్ లైన్డ్ రిఫ్రిజరేటర్(ఐఎల్ఆర్)లు, వాక్ ఇన్ కూలర్లకు బిగించిన ఈ- విన్ పరికరాన్ని గురువారం ప్రారంభించారు. అనంతరం లక్ష్మానాయక్ మాట్లాడుతూ నిల్వ ఉంచిన టీకాల ఉష్ణోగ్రతలను ఇకపై ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ద్వారా ఎల్లవేళలా తెలుసుకోవచ్చన్నారు.



నూతన పరికరాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మానాయక్


దర్శనం కోసం..


కేరళ వాయిద్యాలు


నగరోత్సవంలో..


మల్లికార్జున మండపంలో మంత్రోచ్చారణ


అమ్మవారి ప్రతిమకు కుంకుమ పూజ

శక్తి స్వరూపం.. భక్త నీరాజనం..

రేపటితో దసరా ఉత్సవాల ముగింపు

ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక

విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం అమ్మవారు శ్రీ దుర్గా దేవి అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ ఉత్సవాలు రేపటితో ముగియనున్నాయి. శుక్రవారం మహిషాసురమర్దిని దేవిగా, శనివారం పండగ రోజు శ్రీరాజరాజేశ్వరిదేవి రూపంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తుంది. దసరా రోజు సాయంత్రం ప్రకాశం బ్యారేజీకి ఎగువన దుర్గాఘాట్‌లో తెప్పోత్సవం నిర్వహించనున్నారు. ఇందుకు హంస వాహనాన్ని ఇప్పటికే సిద్ధం చేశారు. ఆలయ అధికారులు, వేదపండింతులు కలిసి మంగళ వాయిద్యాలు, కోలాటం మధ్య దుర్గామల్లేశ్వరస్వామి వార్ల ఉత్సవమూర్తులను ఊరేగింపుగా దుర్గాఘాట్ వద్దకు తీసుకొచ్చి.. హంస వాహనంపై ఉంచి పూజలు నిర్వహించాక నదీ విహారానికి తీసుకెళ్తారు.





భవానీ భక్తుల రాక ఆరంభం...

దుర్గగుడికి భవానీ భక్తుల రాక ఆరంభమైంది. దసరా ఉత్సవాల చివరి మూడు రోజుల్లో కొందరు భవానీ భక్తులు అమ్మవారి ఆలయానికి చేరుకుంటారు. దసరా మరుసటి రోజు నుంచి రెండు రోజులు... వేల మంది భవానీలు దుర్గమ్మ దర్శనానికి వస్తారు. భవానీ భక్తుల కోసం దుర్గమ్మను శ్రీరాజరాజేశ్వరీదేవి అలంకారంలోనే రెండు రోజులు ఉంచుతారు. అమ్మవారిని దర్శించుకున్న తర్వాత కొండ దిగువన కనకదుర్గానగర్‌లో భవానీలు మాల విరమణ చేస్తారు. గత ఏడాది విరమణకు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో.. భవానీలు తీవ్ర అసంతృప్తితో వెళ్లారు. వాళ్లు ఇరుముడిగా తీసుకొచ్చిన బియ్యం, కొబ్బరికాయలను సైతం కనకదుర్గానగర్‌లో రహదారుల పక్కన పడేశారు. ఈసారి అలా జరగకుండా ఏర్పాట్లు చేయాలని భవానీలు విజ్ఞప్తి చేస్తున్నారు.


తల్లీ శరణు





కళా వేదికపై ఆకట్టుకున్న ప్రదర్శన


జయహో దుర్గా భవానీ

నృత్య విన్యాసం

నేటి అలంకారం
శ్రీ మహిషాసురమర్దినీ దేవి



మహిష మస్తక నృత్తవినోదిని
స్ఫుటరణన్మణినూపుర మేఖలా
జనన రక్షణ మోక్షవిధాయిని
జయతి శుంభ నిశుంభ నిషూదిని॥

లోకకంటకుడైన మహిషాసురుడిని చంపిన మహోగ్ర రూపం ఇది. సకలదేవీ, దేవతల శక్తులన్నీ ఈ దేవీలో మూర్తీభవించి ఉంటాయి. మానవనేత్రంతో చూడ సాధ్యం కాని దివ్యతేజస్సుతో, అనేక ఆయుధాలతో సింహవాహినియై ఈ తల్లి భక్తులకు దర్శన భాగ్యం కలిగిస్తుంది. ఈ తల్లి అనుగ్రహం పొందితే అసాధ్యమనేది ఉండదు. మహిషాసుర సంహారం జరిగిన రోజునే 'మహర్నవమి'గా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోంది. ఈ రోజున చండీ సప్తశతీహోమం చేసిన వారికి శత్రుభయం ఉండదు. అన్నింటా విజయం కలుగుతుంది. ఓం ఐం హ్రీం శ్రీం సర్వసమ్మోహిన్యై స్వాహా అనే మంత్రాన్ని జపించి, పానకం, వడపప్పు, గారెలు, పులిహోర, పాయసాన్నం నివేదన చేయాలి. సువాసినీ పూజ చేసి, మంగళద్రవ్యాలు, శక్తికొద్దీ నూతన వస్త్రాలు పెట్టాలి.


కుంకుమార్చనలో..


భక్తుల సేవలో..


క్యూలైన్లలో భక్తులు


కళాభినయం

ఉత్కంఠ భరితంగా కబడ్డీ లీగ్ పోటీలు


పోటీలో తలపడుతున్న ఆటగాళ్లు

మంగళగిరి, న్యూస్‌టుడే: మంత్రి నారా లోకేశ్ సహకారంతో మంగళగిరిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు ఉత్కంఠ భరితంగా కొనసాగుతున్నాయి. రెండో రోజు పోటీలను తిలకించేందుకు వచ్చిన క్రీడాభిమానులతో ప్రాంగణం కోలాహలంగా మారింది. 13 జిల్లాల నుంచి 28 మహిళలు, పురుషుల జట్లు ఇందులో పాల్గొన్నాయి. గురువారం రాత్రితో లీగ్ పోటీలు పూర్తయ్యాయి. పురుషుల విభాగంలో పశ్చిమ గోదావరి జిల్లాపై కృష్ణా 11 పాయింట్ల తేడాతో గెలుపొందింది. కర్నూల్‌పై విజయనగరం 10 పాయింట్లు, చిత్తూరుపై గుంటూరు 35 పాయింట్లు, శ్రీకాకుళంపై కడప 11 పాయింట్లు, కర్నూల్‌పై ప్రకాశం 18 పాయింట్లు, మంగళగిరిపై గుంటూరు 20 పాయింట్ల తేడాతో విజయం సాధించాయి. మహిళా విభాగంలో కర్నూల్‌పై ప్రకాశం నాలుగు పాయింట్ల తేడాతో గెలుపొందింది.

13న ఆర్యసమాజంలో బిరుదు ప్రదానాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: అరండల్‌పేట 11/3లోని ఆర్యసమాజంలో ఈనెల 13న ఉదయం 8 గంటలకు పలువురికి బిరుదు ప్రదానం చేయనున్నట్లు మండల గోపవేద వైదిక ధర్మ ప్రచార సమితి వ్యవస్థాపక కార్యదర్శి ఏలూరి సూర్యనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సమితి 20వ వార్షికోత్సవం సందర్భంగా బిరుదు ప్రదానంతో పాటు సత్కారాలు చేయనున్నట్లు చెప్పారు. మృతదేహాల వద్దకు రావాలంటేనే జంకు చూపే పరిస్థితుల్లో అంత్యేష్టి కార్యక్రమాలు నిర్వహించిన ప్రత్యూష వైదిక ధర్మ ప్రచారకులు, ఆర్య సమాజం గుంటూరు మాజీ అధ్యక్షులు కోనేరు జానకీదేవిని ఆర్యమాత బిరుదుతో సత్కరిస్తున్నారు. దశాబ్దాలుగా ఆర్య సమాజ సిద్ధాంతాలను ఆచరించి ప్రచారం చేస్తున్న వైదిక ధర్మప్రచారకుడు కొత్తమాసు మల్లికార్జునరావును ఆర్యభూషణ బిరుదుతో, పెరూలో జరిగిన జూనియర్ వరల్డ్ షూటింగ్‌లో బంగారు, కాంస్య పతకాలు సాధించిన నేలవల్లి ముఖేష్‌కు సత్కారాలు జరుగుతాయన్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో ఓకీ రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 123, రిటైల్ ధర - 145, చికెన్ విత్‌స్కిన్ - 210, చికెన్ స్కిన్‌లెస్ - 239.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -120 రిటైల్ ధర 142 చికెన్ విత్ స్కిన్ - 206, చికెన్ స్కిన్‌లెస్ - 234.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 128, 138, 148 చికెన్ విత్ స్కిన్ - 240 చికెన్ స్కిన్‌లెస్ - 250.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.93/-.

5.7 మి.మీ సగటు వర్షపాతం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు సగటున 5.7 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. కాకుమాను మండలంలో 17.2, దుగ్గిరాల 16.8, మంగళగిరి 16.6, పెదకాకాని 10.2, తాడికొండ 9.4, చేబ్రోలు 7, తాడేపల్లి 5.4, కొల్లిపర 4.4, పెదనందిపాడు 3.6, తుళ్లూరు 2.8, ఫిరంగిపురం 2.2, గుంటూరు పశ్చిమ 2, తెనాలి 2, వట్టిచెరుకూరు 1.8, గుంటూరు తూర్పు 1, పొన్నూరు 1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది.

'ఈనాడు' లక్ష్య అథ్లెట్లకు పతకాల పంట


పతకాలు సాధించిన అథ్లెట్లతో కోచ్ రవి

గుంటూరు క్రీడలు, న్యూస్‌టుడే: ఇటీవల రాజమహేంద్రవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి 37వ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీల్లో 'ఈనాడు' లక్ష్య అథ్లెట్లు ప్రతిభ కనబర్చి పతకాలు కైవసం చేసుకున్నారు. ఏడు బంగారు, ఆరు రజత, మూడు కాంస్య పతకాలు చేజిక్కించుకున్నారు. అండర్-20 కేటగిరిలో షేక్ రోషన్ మూడు క్రీడాంశాల్లో మూడు బంగారు పతకాలు సాధించగా, ఎం.కిశోర్ బంగారు, రెండు రజత, మునీర్ కాంస్య, నాగ విహారిక బంగారు పతకాలు సాధించారు. అండర్-18 కేటగిరీలో హమీద్ రెండు రజత, నూర్‌బాషా, అబ్దుల్లా అహమ్మద్‌లు బంగారు పతకాలు, దీప్తి రెడ్డి కాంస్య, మెహరాజ్ సుల్తానా పసిడి, కాంస్య పతకాలు సాధించారు. షేక్ రోషన్ ఉత్తమ అథ్లెట్‌గా నిలిచారు. 'ఈనాడు' లక్ష్య కోచ్ రవి మెరుగైన శిక్షణ ఇవ్వడంతో మొత్తం 15 పతకాలు కైవసం చేసుకున్నారు.